వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 7, నవంబర్, 2022 16 పేజీలు

## రామప్పలో కార్తీకమాస పూజలు



16లో..

## ఏకగ్రీవ పంచాయతీలకు అందని
# నజరానా



2 లో..

## ఏళ్లుగా తప్పని ఎదురుచూపులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :
పంచాయతీ ఎన్నికలకు ముందు సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ఆయా గ్రామపంచాయతీల అభివృద్ధికి 15 లక్షల రూపాయలు నిధులు నజరానాగా అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు ప్రకటించింది. ఎన్నికలకు నాయకులు వెళ్లే కన్నా ఏకగ్రీవం గ్రామాలు చేసుకుంటే బాగుపడతాయని రాజకీయ నాయకులు గ్రామస్తులు ఏకతాటిపైకి వచ్చి జిల్లాలో పంచాయతీల్లో ఏకగ్రీవంగా పాలకవర్గాలను ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రభుత్వ నిధులు రూ.10 లక్షలు, సంబంధిత నియోజకవర్గ ఎమ్మెల్యే నిధులు నుంచి మరో రూ.5 లక్షలు మొత్తం రూ.15 లక్షల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## తెరాసలో భగ్గుమన్న
# వర్గ విభేదాలు

- మునుగోడు ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు
- మానుకోటలో చీలిపోయిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయులు
- ఎవరికి వారే సంబురాలు జరుపుకున్న నాయకులు
- సంబురాలకు దూరంగా ఉన్న మంత్రి, ఎంపీల వర్గాలు



8 లో..



## వివాదాస్పదంగా కొత్తకొండ ప్రభుత్వ భూమి

క్రీడా ప్రాంగణం కేటాయించే స్థలంలో గుడిసెలు తొలగింపు

పోలీసుల సహకారంతో గుడిసెలు తొలగింపు



16లో..

## ప్రాంగణం ఒకటి...
# గురుకులాలు రెండు..!

### సామర్థ్యానికి మించి విద్యార్థుల రద్దీ



2 లో..

# ఏకగ్రీవ పంచాయతీలకు అందని నజరానా

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రోత్సాహక నగదును గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవడంతో పాటు సమస్యలను గ్రామ ప్రజలు పరిష్కరించుకోవచ్చని ఏకగ్రీవ సర్పంచులు ఆశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు 2019 జనవరిలో జరిగాయి. ఇప్పటి వరకు నజరానా నిధులు గ్రామపంచాయతీలకు అందకపోవడంతో పాలకవర్గాలకు నిరాశే మిగిలింది. కొత్తగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గాలకు మూడేళ్లు గడిచింది. ప్రోత్సాహకాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. గతంలో ఏకగ్రీవ గ్రామపంచాయతీలకు రూ. 7 లక్షల రూపాయల ప్రోత్సాహకం మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ మొత్తాన్ని పెంచడంతో సర్పంచులు వార్డు సభ్యులు ఎప్పుడు విడుదల చేస్తారని నిరీక్షిస్తున్నారు.

**నిధులు లేక కుంటుపడుతున్న అభివృద్ధి...:**

పంచాయతీలలో నిధులు లేక గ్రామాల్లో పనులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా పంచాయతీల్లో నిధులు లేక కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ప్రజాప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యుత్ బిల్లులు, పారిశుధ్య కార్మికుల వేతనాలు, ట్రాక్టర్ ఈఎంఐ ప్రతినెలా చెల్లించేందుకు సైతం నిధులు లేవని అంటున్నారు.

**చెట్ల కిందనే సమావేశాలు...:**

గ్రామాల్లో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా మారాయి. కాలువలు లేక మురుగునీరు రహదారుల పైకి చేరుతుంది. త్రాగునీరు పూర్తిస్థాయిలో అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకవర్గాలు ఏర్పాటు చేసుకునే సమావేశాలకు వేదికలు కరువయ్యాయి. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేక చెట్ల కిందనే సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రోత్సాహక నిధులు వెంటనే అందిస్తే గ్రామాల రూపురేఖలు మార్చవచ్చని ప్రజాప్రతినిధులు ఎదురుచూస్తున్నారు.

**ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాం..:**

ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ప్రోత్సాహక నిధులు రాలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదించి నిధులు మంజూరైన వెంటనే ఏకగ్రీవ పంచాయతీలకు అందిస్తాం అని రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారి డిపివో రవీందర్ తెలిపారు.

### ప్రాంగణం ఒకటి

# గురుకులాలు రెండు

**గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త**



ఇదొక విచిత్ర పరిస్థితి...ఒక విద్యాసంస్థ నిర్వహణకే ఇబ్బందికరంగా ఉన్న భవనసముదాయంలో రెండు విద్యాసంస్థల విద్యార్థులను కుక్కి రోజులు వెళ్లదీస్తున్న దైన్య స్థితి. ఇంతకుమందే నడుస్తున్న విద్యాసంస్థలో ఉన్న విద్యార్థులకు వసతి సౌకర్యాలు సరిపోవడంలేదంటూ ఆ విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డెక్కి ఆందోళనకు దిగిన సంఘటన చోటు చేసుకున్న కొద్ది రోజులకే మరో చోట మంజూరైన విద్యాసంస్థకు చెందిన విద్యార్థులను ఈ విద్యాసంస్థకు తరలించి సమస్యను మరింత జఠిలం చేసిన అధికారులు మాత్రం ఏమి జరిగితే మాకేమిలే అనే చందంగా చేతులు దులుపుకున్న వ్యవహారం విమర్శలకు దారితీస్తున్నది. మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతీరావు పూలే బిసి బాలికల గురుకులుంలో నెలకొని ఉన్న పరిస్థితి ఇది. ఈ గురుకులంలో 5 నుండి 10 తరగతుల వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులు 480 మంది ఉన్నారు. ప్రైవేటు భవనసముదాయాన్ని అద్దెకు తీసుకొని ఈ గురుకులాన్ని నిర్వహిస్తున్న క్రమంలో బాలికల సంఖ్యకు సరిపడిన విధంగా గదులు, మూత్రశాలలు అందుబాటులో లేవన్న ఆరోపణలతో మూడు మాసాల క్రితం విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగిన నేపథ్యంలో గదుల సంఖ్యను పెంచడంతో పాటు మూత్రశాలలు, మరుగుదొడ్ల సంఖ్యను కూడా పెంచారు. ఇంకా అవి అసంపూర్తి నిర్మాణ దశలోనే ఉండగా గుడ్డిలో మెల్లలాగా ఏదో విధంగా నిర్వాహకులు రోజులు నెట్టుకొస్తున్నారు. కాగా ఈ విద్యాసంవత్సరంలో కేసముద్రం మండలానికి కూడా జ్యోతిరావుపూలే బిసి బాలికల గురుకులం మంజూరు అయింది. తరగతులు కూడా ఈ సంవత్సరం నుండే ప్రారంభించేందుకు ప్రవేశ పరీక్షలు నిర్వహించి బాలికలను ఎంపిక చేసారు. కొత్తగా మంజూరు చేసిన ఈ గురుకులంలో 5 నుండి 7 తరగతులను ప్రారంభించగా 240 మంది విద్యార్థినులను ఎంపిక చేసారు. అయితే కేసముద్రం మండలంలో కూడా గురుకులం నిర్వహణకు సంబంధించి భవనసముదాయం అందుబాటులో లేకపోవడంతో ఆ విద్యార్థినులను కూడా గూడూరు గురుకులానికి తరలించారు. ప్రారంభించిన కొత్తలో కొద్దిమంది విద్యార్థినులే గురుకులానికి వచ్చినట్లు చెపుతుండగా ఇటీవల పూర్తిస్థాయిలో గురుకులానికి చేరుకున్నట్లు తెలిసింది. దీంతో ఇక్కడి గురుకుల ప్రాంగణంలో విద్యనభ్యసించే విద్యార్థినుల సంఖ్య 720కి చేరింది. మొత్తం 18 సెక్షన్లతో తరగతుల నిర్వహణ కొనసాగుతున్నది. విద్యార్థినుల రద్దీ ఎక్కువ కావడంతో తరగతి గదులు, వసతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్ల వాడకానికి ఇబ్బందులకు తెరలేసింది. ఇక్కడి గురుకులంలోని విద్యార్థినుల సంఖ్యకే సరిపడే విధంగా భవన సముదాయంలో వసతి సౌకర్యాలు ఉండగా కొత్తగా ప్రారంభమైన మరో గురుకులం బాలికలను కూడా ఇక్కడికే తరలించడంతో అసలు ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. ఇక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలిసి కూడా అధికారులు అదనంగా విద్యార్థినులను తెచ్చి పెట్టి మరిన్ని ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాత్రి వేళల్లో పడుకోవడానికి కూడా బాలికలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. గదులు సరిపోని పరిస్థితిలో సామర్థ్యానికి మించి బాలికలను గదుల్లో కుక్కడంతో ఈ పరిస్థితి నెలకొని ఉందంటున్నారు. పెరిగిన బాలికల సంఖ్య కారణంగా రక్షణ పరమైన ఇబ్బందులు కూడా తలెత్తే పరిస్థితులున్నాయని, ఇప్పటికైనా అధికారులు బాలికల ఇబ్బందులను గుర్తించి కేసముద్రం గురుకులం విద్యార్థినులను తిరిగి అక్కడికే తరలించి ఇక్కడి గురుకులం బాలికల ఇబ్బందులను తొలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

**త్వరలో కేసముద్రం తరలిస్తాం: ఆర్సీఓ రాంరెడ్డి**



ఒకే ప్రాంగణంలో రెండు గురుకులాల నిర్వహణ వల్ల ఇబ్బందులు తలెత్తుతున్న విశయం వాస్తవమేనని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్సీఓ రాంరెడ్డి తెలిపారు. ఒకే భవన సముదాయంలో రెండు విద్యాసంస్థల నిర్వహణ వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల గురించి 'ప్రభాతవార్త' ఆయన ధృష్టికి తీసుకువెళ్లిన క్రమంలో ఆయన ఈ విధంగా స్పందించారు. కేసముద్రంలో జెబిపి గురుకులం నిర్వహణకు భవనసముదాయ నిర్మాణం కొనసాగుతున్నదని, నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. పనులను మరింత వేగవంతం చేసి కొద్ది రోజుల్లోనే విద్యార్తినులను అక్కడికి తరలిస్తామని ఆర్సీఓ తెలిపారు.

# జాతీయ పార్టీ దేశ వ్యాప్త జైత్రయాత్రకు నాంది

**రఘునాథపాలెం, నవంబర్ 6 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇటీవల స్థాపించిన భారతీయ రాష్ట్ర సమితి జాతీయ పార్టీ దేశ వ్యాప్త జైత్రయాత్రకు నాంది కానున్నదని, మునుగోడు గెలుపే కేంద్ర రాజకీయాల్లో మార్పు తథ్యమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మునుగోడు నియోజకవర్గ తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీలు, సంబరాలు జరుపుకున్నారు. మంత్రి సమక్షంలో నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు గులాబీ కండువాలతో ద్విచక్ర వాహనాలపై గులాబీ రంగును చల్లుకుంటూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని, మునుగోడు ఫలితం మరోమారు నిరూపితం అయిందన్నారు. ఈ ఫలితం కేసీఆర్ నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, ఎన్ని కుట్రలు పన్నినా చివరకు ధర్మమే గెలిచిందన్నారు. రాబోవు రోజుల్లో దేశ రాజకీయాల్లో ముందుకు నడిచేందుకు మునుగోడు విజయం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పును స్వాగతిస్తున్నామని, ఖచ్చితంగా ప్రధానపాత్ర పోషించి ఈ దేశానికి తెలంగాణ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. మంత్రి ఈ మేరకు విజేత ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సవాల నడుమ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. తొలుత రఘునాథపాలెం మండలం నుంచి మోటార్ సైకిళ్లతో భారీగా ప్రదర్శన నిర్వహించిన పార్టీ శ్రేణులు నగరంలో ప్రవేశించి మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ప్రతి ఒక్కరూ రంగులు చల్లుకొని సంబరాల్లో పాల్గొని కేరింతలు కొడుతూ ప్రధాన కూడళ్లలో ప్రభాకర్‌రెడ్డి, కేసీఆర్, పువ్వాడ ఫోటోలతో ర్యాలీలో పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, నవంబర్ 6 – ప్రభాతవార్త:**

ఈ నెల 7వ తేదీన సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు సకాలంలో హాజరుకావాలని, ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.

## స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం, నవంబర్ 6 – ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్, వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల ప్రధాన పర్యవేక్షణాధికారి ఆదేశాల మేరకు కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతీయ ఆస్పత్రులు, మణుగూరు, ఇల్లెందు, అశ్వారావుపేటలోని కమ్యూనిటీహెల్త్ సెంటర్లలో, బూర్గంపాడులో 9 స్టాఫ్‌నర్సుల పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమించేందుకు నిర్ణయించినట్లు డీసీహెచ్‌ఎస్ రవిబాబు తెలిపారు. ఈ నెల 9వ తేదీనుంచి 14వ తేదీ వరకు తమ కార్యాలయంలో ధరఖాస్తులను అందించాలని కోరారు.

## రాహుల్ యాత్రలో పేట నాయకులు

**అశ్వారావుపేట రూరల్–ప్రభాతవార్త**



కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ పాదయాత్రలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు దంజు.నాయక్, మాజీ ఎంఎల్ఏ తాటి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గత నెల చివరిలో రాహుల్ తెలంగాణా రాష్ట్రంలోకి ప్రవేశించిన నాటి నుంచీ వీరు తమ శ్రేణులతో మద్దతు పలికారు. దీనిపై దంజు నాయక్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ, ఈసారి ఎలాగైనా అశ్వారావుపేటలో తిరిగి కాంగ్రెస్ విజయపతాకాన్ని ఎగురవేస్తుందన్నారు. 2009లో తొలిసారిగా నియోజకవర్గం ఏర్పడిన తరువాత మళ్ళీ ఇంతవరకూ కాంగ్రెస్‌కి అవకాశం రాలేదని, నిజానికి ఈ సిగ్మెంట్‌లో సాంప్రదాయ కాంగ్రెస్ ఓటుబ్యాంకుకు తిరుగులేదన్నారు. కార్యకర్తలంతా అదే స్ఫూర్తితో పనిచేసి విజయాన్ని అందుకోవాలని పిలుపునిచ్చారు.

## దేవస్థానం భూములను ఆదివాసీలకే కేటాయించాలి-ఏఎస్‌పీ

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**



ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ నేతృత్వంలో భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం భూములు అన్యాక్రాంతాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ యస్‌టీ.ఆన్స్ స్కూల్ వద్ద నుండి భద్రాచలం దేవస్థానం ఈఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన ద్వారా దేవస్థానం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ.. గత కొన్ని దశబ్దాలుగా ఆదివాసీ ఏజన్సీ చట్టాలకి విరుద్ధంగా వలస గిరిజనేతరులు దేవస్థానం అవినీతి అధికారుల అండదండలతో పరిహారం కానీ, కౌలుకానీ చెల్లించకుండా ఆక్రమించుకుని అనుభవించడమే కాక, అధికార పార్టీ ప్రతినిధులు అక్రమ కట్టడాలకి పాల్పడుతూ వందల ఎకరాలు లక్షల కోట్ల క్రయ విక్రయ వ్యాపారం చేయడం, దేవస్థానం అభివృద్ధి పనులు కూడా జరగకుండా దౌర్జన్యంగా అడ్డుకోవడం జరుగుతుందని, ఈ అక్రమాలకు అడ్డుకట్టావేయాలని 2008 నుండి దేవస్థానం భూముల పరిరక్షణ పోరాటం సాగిస్తున్నామని వలస గిరిజనేతరులను దేవస్థానం భూముల నుండి ఖాళీ చేసి, పోలవరం నిర్వాసితులకు, పునరావాసనికి, సాగుకు, అలానే మిగిలిన భూములను, స్థానికులకు నివాసానికి, వ్యవసాయానికి కేటాయిస్తూ ఆదివాసీ హక్కులకు అనుకూలంగా, దేవస్థానానికి ఆదాయం సమాకూర్చే విధంగా నిర్ణయం చేపట్టేవరకు ఈ పోరాటం ఆగదని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయని పక్షంలో భూములను ఆదివాసీలమే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఎస్‌పీ అధ్యక్షులు ఉయిక శంకర్, మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకాల సుధీర్, ఏఎస్ఆర్ జిల్లా నాయకులు కుంజా అనిల్, బీజీపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వీసాల సంజీవరావు, భద్రాద్రి నియోజకవర్గ ఇంచార్జి ఉమ్మల దుర్గారెడ్డి, సమన్వయకర్త మడివి నెహ్రూ, కూర నాగేశ్వరరావు, బంగారు వెంకటేశ్వర్లు, సోడే నాగమణి, సూట్రూ వెంకటలక్ష్మి, కుర్సం రాజక్క, ఉయిక సరోజినీ, అలానే వివిధ గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండే ట్రాఫిక్
# అవగాహన కలిగి ఉండాలి
### వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి. బాబులాల్

వరంగల్ క్రైమ్ నవంబర్ 6(ప్రభాతవార్త:



విద్యార్థులు పాఠశాల దశనుండే ట్రాఫిక్ నియమాల పై అవగాహన కలిగి ఉండడం ఎంతో శ్రేయస్కారం అని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. ఆదివారం మామునూర్ పిటిసిలోని 10టి, బెటాలియన్ కి చెందిన 300 మంది ఎన్.సి.సి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కలిగించారు. ఈ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య వ్యక్తిగా పాల్గొని మాట్లాడుతూ వాహనాలు నడిపై క్రమంలో హెల్మెంట్, నెంబర్ప్లేట్స్, లేకుండా ప్రమాణం చేయకూడదని, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని, కార్ నడిపేటప్పుడు సీట్బెల్ట్ తప్పసి సరిగా ధరించాలని సూచించారు. కాంటాక్ట్,నాన్ కాంటాక్ట్ కేసుల గురించి, సిసి కెమెరాల పనితీరు గురించి, కమాండ్, కంట్రోల్ సెంటర్ గురించి, మద్యం సేవించి వాహనాల పై ప్రయాణం చేస్తే జరిగే నష్టాలపై, జైలు శిక్షలపై విధించే జరిమానాలపై, సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కల్నాన్ ఖండూరీ, ఎన్.సి.సి ఆఫీసర్ బాల రెడ్డి తదితరుల సిబ్బంది పాల్గొన్నారు.

## బావిలోపడి వ్యక్తి మృతి

జఫర్గడ్,నవంబరు6, ప్రభాతవార్త:



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి శోభన్బాబు(30) ప్రమాదవశాత్తు బావిలోపడి మృతిచెందడం జరిగిందని పోలీసులు, గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివారల మేరకు శోభన్బాబు ఈత నేర్చుకునేందుకు బావిదగ్గరకు వెళ్లడంతో ప్రమాదవశాత్తు అందులోపడి మృతిచెందడం జరిగిందని తెలిపారు. మృతుడికి భార్య ఉన్నదని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శోభన్బాబు మృతిపట్ల కుటుంబ సభ్యులను స్థానిక జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్ పరామర్శించారు.

## ఎల్కతుర్తిలో విజయోత్సవ సంబరాలు

ఎల్కతుర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద మండలపార్టీ అధ్యక్షులు గోడిశాల ముఖ్య అతిథులుగా హన్మకొండ జిల్లా పర్షత్ డాక్టర్ సుధీర్కుమార్ హాజరైనారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘనవిజయం సాధించడం తెలంగాణ రాష్ట్ర ప్రజల విజయంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి టీఆర్ఎస్వీ హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ గుండేటి సతీష్, వివిధ గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు పిట్టల మహేందర్ వెంకటేష్ యాదవ్ బొంకూరి భద్రయ్య జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ఆర్డర్ చేస్తే అప్రమత్తంగా ఉండాలి
### మిల్స్కాలని ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్

వరంగల్ క్రైమ్ నవంబర్ 6(ప్రభాతవార్త:



ఆన్లైన్లో గిఫ్ట్, బర్త్ డే, హోమ్ నీడ్స్ లాంటివి ఆర్డర్ చేసే క్రమంలో వినిమోగ దారులు జాగ్రత్తలు తీసుకోవాలని మిల్స్ కాలని ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ అన్నారు. శనివారం రాత్రి మిల్స్కాలని పరిధి రాంకీలో తోట అఖిల్ అనే తన మిత్రుడు బర్త్ డే కోసం ఆన్లైన్లో కేక్ అర్డర్ చేశాడు. అవతలి నుండి ఓ వ్యక్తి అర్డర్ కన్ఫార్మ్ చేయడానికి ఫోన్ కు వచ్చిన వన్డేమ్ పాస్వర్డ్ చెప్పాల్సిందిగా కోరడంతో అఖిల్ తన ఫోన్కు వచ్చిన పాస్వర్డ్ చెప్పేశాడు. కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఆ వ్యక్తి అకౌంటులో నుంచి రూ. 120లక్షలు నగదు మాయమైనట్టు బాధితుడు స్థానిక పోలీసులకు పిర్యాదు చేసాడు. ఈ సందర్భాంగా సీఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, మొబైల్కు వచ్చే మెసేజ్లు ఎవరు అడిగినా నిర్ధారణ చేసుకున్నాకే చెప్పాలని అన్నారు. బ్యాంక్ నుండి ఎలాంటి మెసేజ్ వచ్చినా అవసరం అయితే బ్యాంక్కు వెళ్లి నిర్ధారణ చేసుకోవాలని బ్యాంక్ ఉద్యోగులు ఎప్పుడూ కస్టమర్కు కాల్ చేసి అడిగే అవకాశం తక్కువగా ఉటుందని తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ఎమేరకు సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసినట్లు ఈ సందర్బంగా తెలిపారు.




## గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

ప్రభాతవార్త, గీసుకొండ



గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మాల గ్రామానికి చెందిన బొడిగే కుమార స్వామి(55) మహబూబాబాద్ జిల్లా గూగూరు మండలం భూపతిపేట ఎంపీపీఎస్లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం విధులు నిర్వహిస్తున్న క్రమంలోనే కుమార స్వామికి చాతిలో నొప్పి రావడంతో వెంటనే ప్రధాన ఉపాధ్యాయుడికి చెప్పి ఇంటికి బయలుదేరారు. ఖానాపూర్ నుంచి నర్సంపేట బస్టాండ్లో గుండెపోటుకు గురయ్యారు. కిందపడిపోయిన కుమార స్వామి సమాచారాన్ని ప్రయాణికులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వెంటనే వారు హన్మకొండలోని ఓ ప్రయివేట్ హాస్పటల్కి తరలించారు. చికిత్స జరుగుతున్న తరుణంలో మరోసారి గుండెపోటు రావడంతో కుమార స్వామి మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# కొత్తకొండ ప్రభుత్వ భూమి వివాదస్పదంగా మారింది

**-క్రీడా ప్రాంగణం కేటాయించే స్థలంలో గుడిసెలు తొలగింపు**

**-అధికారులకు గుడిసెలు వేసిన వారితో వివాదాస్పదం**

**-పోలీసుల సహకారంతో గుడిసెలు తొలగింపు**

భీమదేవరపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త

కొత్తకొండ గ్రామ శివారులో ప్రభుత్వ భూమి వివాదాస్పదంగా మారింది. కొత్తకొండ గ్రామంలో సర్వేనెంబర్.2లో కొత్తకొండ గ్రామవాసులు గుడిసెలు వేయడంతో వివాదాస్పదంగా మారింది. గుడిసెలు తొలగించడంతో బాధితులు కాంగ్రెస్ తొలగిస్తున్న తెలుసుకున్న బాధితుల సంఘటన స్థలానికి చేరి రోడ్డుపై బైఠాయించి నిరసన



చేపట్టారు. అధికారులకు గుడిసె వాసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం సూట్ చేసుకుని శివారు ప్రాంతం ఒక్కసారిగా రణరంగంగా తలపించింది దీంతో పోలీసులు చొరవతీసుకొని నిరసన కారులను తొలగించారు. కొత్తకొండ శివారులోని సర్వే నెం. 2 ప్రభుత్వ భూమిపై ఎమ్మార్వో ఉమారాణి వివరణ కోరగా ఈ సర్వే నంబర్లు ప్రభుత్వ స్థలం రెండు ఎకరాల గుంట ఉందని అందులో నర్సరీ డంపింగ్ యార్డు ఉన్నాయని మిగిలిన భూమిని క్రీడాప్రాంతానికి కేటాయించాలని తెలిపారు. అధికారులు ప్రభుత్వ భూములు ఎవరి ప్రవేశించిన చట్టపరమైన చర్యలు తప్పుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం గమనార్హం.

**కేసీఆర్ కాలనీ పేరుతో గుడిసెలు...**

స్థానిక పేదలు కేసీఆర్ కాలనీ ఏర్పాటుచేసి



గుడిసెలు వేసి కొంతకాలంగా ఆక్రమించారు. వివాదంలో ఉన్నందున ఈ భూమిని జేసీబీతో అధికారులు తొలగించారు.

## ఘనంగా టీఆర్ఎస్ సంబరాలు

రాయపర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల ఫలితాల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్తి కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి అత్యధిక మెజారిటతో గెలుపొందగా రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్గౌడ్, పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్రావు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి పూస మదు, పార్టీ జిల్లా నాయకులు వనజ, రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి. నయీమ్, పార్టీ అధికార ప్రతినిధి, తాళ్లపెల్లి సంతోష్గౌడ్, సహాయ కార్యదర్శి రామారావు, పార్టీ ఎస్సీ సెల్ అద్యక్షుడు గారే నర్సయ్య, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్రెడ్డి, ఎంపిటిసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి ఉస్మాన్, టాక్కేళ్లపల్లి రవీందర్రావు, కుందూరు యాదగిరిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, మండల పార్టీ ముఖ్య నాయకులు, ఎలమంచ శ్రీనివాస్రెడ్డి, లేతాకుల యాధవరెడ్డి, నర్సింహామూర్తి, మచ్చ సత్యం, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గాల అమలుతోనే సమాజంలో
# పెరుగుతున్న అంతరాలు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు6, ప్రభాతవార్త:




సమాజంలో ఉన్నటు వంటి అన్ని వర్గాలు, సమస్త రంగాల అభివృద్ధి జరగాలంటే విద్యా రంగం అనేది కీలకమైందని, ఈ విషయాన్ని అన్ని వర్గాలు నిర్లక్ష్యం చేయడం వలన సమాజం సంక్షోభంలో కూరుకపోతున్నదని ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు వి.నర్సింహారెడ్డి అన్నారు. సంపన్నవర్గాలకు ఒకవిధంగా పేదవర్గాలకు ఒకవిధంగా విద్యను అందిస్తూ విద్యను అమ్ముకునే విధానాలను పాలకవర్గాలు అమలుచేయడం వలన సమాజంలోని ప్రజల మధ్య అంతరాలు పెరిగి పోతున్నాయన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు గోవర్ధన్ మాట్లాడుతూ ఎనిమిదేళ్ల తెరాస పాలన విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగించిందని, విద్యారంగాన్ని భ్రష్టుపట్టించార, ఉమ్మడి రాష్ట్రంలో కేటాయించిన నిధులకంటే కూడా తక్కువ నిధులు కేటాయి స్తున్నారని, ఇలా ఐతే ఇది బంగారు తెలంగాణను ఎలా నిర్మిస్తారన్నారు. దేశంలో విద్యారంగ అభివృద్ధిలో 25వస్థానంలో రాష్ట్రం కొనసాగుతుందని తెలిపారు. మహాసభలో పీడీఎస్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిడి కాయల పరుశరాం, ఇ.విజయ్కన్నా, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎ.సాంబ, ఎం.సురేష్, శ్రీశైలం, కోశాధికారి వెంకట్రెడ్డి, రాష్ట్రనాయకులు రియాజ్, మంజుల, గణేష్, నాగరాజు, బోనగిరి మధు, రత్నం, రమేష్ సతీష్ పాల్గొన్నారు.




## కొనసాగుతున్న కార్తిక మాస పూజలు

<u>పరకాల, నవంబర్ 6, ప్రభాతవార్త</u>



కుంకుమేశ్వరస్వామి ఆలయం తెల్లవారు జామునుంచి భక్తులతో కిటకిటలాడుతోంది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉచిత ప్రసాద వితరణ చేశారు. కుంకుమేశ్వరస్వామి దేవస్థానములో కార్తీక మసోత్సవ వజ్రగ్రధిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహాఅన్నదాన మహోత్సవములు అత్యంత వైభవముగా శైవాగమోక్తముగా ప్రముఖ శైవాగమ పండితులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్ శర్మ ఆచార్యత్వమున నిర్వహించారు. ఆదివారం త్రయోదశీ పురస్కరించుకొని ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, మహాన్యాసపూర్వక విశేషోత్సవము, ఉదయం 10 ఎక్కటి నాగేశ్వరరావు కుమారుడు శ్రీనివాస్– స్వప్న దంపతులచే మహాన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు మహిళా మణులచే ఆకాశ దిపోత్సవము చతుర్వేద పారాయణము, దీపోత్సవము నిర్వహించారు. సోమవారము కార్తీక పౌర్ణమి సందర్భముగా ఉదయం 11గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతములు సాయంత్రం 7గంటలకు జ్వాలాతోరణోత్సవము జరుగనున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

<u>రాయపర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త</u>



వర్దన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వర్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు మాతృమూర్తి ఐలమ్మ ఆదివారం అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్థీవ దేహానికి తెరాసా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, డీసీసీబీ చైర్మన్ మార్నేనీ రవీందర్‌రావు నివాళ్లు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మార్గం బిక్షపతి, ఫ్యాక్స్ చైర్మన్ రాజేష్‌కన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఏలేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తుల్ల కుమారస్వామి, ఐనవోలు దేవస్థాన చైర్మన్ మునిగాల సమ్మయ్య, ఎంపిటిసి ఉమ, కౌన్సిలర్ రవీందర్, సర్పంచ్‌లు అంజన్‌రావు, నాయకులు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిరంజన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ భారతక్కకు ఘననివాళులు

<u>భీమదేవరపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త</u>



ముల్కనూర్ ఎమ్మార్పిఎస్ భారతక్కకు ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఆదివారం హుస్నాబాద్ ఎమ్మార్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి భారతక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ మాసపల్లి భారతక్క 2017లో మాదిగ ఎస్సీ వర్గీకరణ 56 కులాల న్యాయపరమైన డిమాండ్ల కోసం పోరాటంలో అసెంబ్లీ ముట్టడి క్రమంలో ప్రాణాలర్పించింది ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు రేణిగుంట భిక్షపతి తాండూర్ చిరంజీవి ఐలపాక స్వామి గజ్జల రాజయ్య రవీందర్ ఛత్రపతి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కార్తీక పౌర్ణమి

### - తులసి వివాహాలకు సర్వం సిద్ధం
### - ఆలయాల్లో సత్యనారాయణ వ్రతాలు

<u>పరకాల- ప్రభాతవార్త</u>



అతి పవిత్రమైన రోజు కార్తీక పౌర్ణమి, కార్తీక పౌర్ణమి రోజు పరమేశ్వరుడిని దర్శించుకుంటే సకల సంపదలు చేకూరుతాయని అపార నమ్మకం. నువ్వుల నూనెతో దీపారాధన ఎంతో శ్రేయస్కరం, అగ్నితత్వ మాసమైన కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి చంద్రుని విశేషంగా ఆరాధించాలి అని మన పూర్వులు చెబుతారు. చంద్రుని కొలవడంతో మానసిక చైతన్యం, కుటుంబ శ్రేయస్సు సంతాన సౌభాగ్యం ప్రశాంతత ఏర్పడుతుంది. నేడు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని పరకాల డివిజన్‌లో ఆలయాలు ముస్తామయ్యాయి. నేడు అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమి కార్తీక మాసంలో ప్రతి రోజు పర్వదినమే. అయితే ఈ మాసం నెల రోజులు చేసే పూజలు అన్నింటికంటే కార్తీక పౌర్ణమి నాటి పూజకు ఫలితం అధికమంటారు. అగ్నితత్వ మాసమైన కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమికి చంద్రున్ని విశేషంగా రాధించాలి అని మన పూర్వులు చెబుతారు. చంద్రుని కొలవడంతో మానసిక చైతన్య కుటుంబ శ్రేయస్సు భార్య భర్తల మధ్య సఖ్యత సంతాన సౌభాగ్యం కలిగే ప్రశాంతత ఏర్పడుతుంది. అటువంటి కార్తీక పౌర్ణమి విశేషాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కార్తీక పౌర్ణమి రోజున సాంప్రదాయం ప్రకారం ఉదయమే పుణ్య స్త్రీలు మండలస్నానమాచరించి, సూచి అయిన వస్త్రం దరించి, ఇంటి ముంగిట రంగవల్లులు దిద్ది పార్వతి పరమేశ్వరులకు ఆహ్వానం పలుకుతూ, ఇల్లంతా అలంకరించాలి. సూర్యోదయానికి పూర్వామే తులసి కోట వద్ద 365 వత్తులను ఆవు నేతితో కానీ కొబ్బరి నూనెతో కానీ నువ్వుల నూనెతో కానీ, తడిపి దీపాలను వెలిగించాలి. అలాగే బియ్యం పిండితో చేసిన దీపాలను ఉసిరికాయ దీపాలను సమర్పించాలి. పిమ్మట శివాలయానికి వెళ్లి గుమ్మడి, కంద దుంప తాంబూలాలతో బ్రాహ్మణులకు దానం ఇచ్చి నమస్కరించి వారి ఆశీర్వాధాన్ని పొందాలి. అరటి దొన్నెల్లో దీపాలు వెలిగించి, పవిత్ర నదులలో కాలువలో వదలాలి. ఈ వేళ చాలా ప్రాంతాలలో నదీమతల్లికి పసుపు కుంకుమ సమర్పిస్తారు. ప్రాముఖ్యత కలిగిన ఈ జ్యోతి దర్శనానికి భక్తులు వస్తారు. పౌర్ణమి నాడు శ్రీకృష్ణుని రాసలీలకు పెట్టినది పేరు. అందువలన ఈ రోజు శ్రీకృష్ణ స్మరణ కూడా అత్యంత ఫలవంతమైనది. కార్తీక పౌర్ణమి నాడు కార్తికేయుడు తార కాసురుని సంహరించినట్లు తెల స్తోంది. అందువలన ఆయనకు కూడా విశేష పూజలు నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు తమిళలు నూతన వధూవరులను పుట్టింటికి పిలిచి వారితో దీపారాధన చేయించి సువాసినులకు దక్షిణ తాంబులాలు ఇప్పిస్తారు. దీనివలన భవిష్యత్తు బంగారు బాటగా ఉంటుందని తమ కుమార్తె వలన మరొక గ్రహం కాంతులీనుతుంది అని నమ్మకం. కార్తీక పౌర్ణమి నాటి పూజకు ఫలితం అధికంగా ఉంటుందని పండితులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు చంద్రుని నుంచి అమృత కిరణాలు వస్తాయి అన్నారు. ఆ అమృత కిరణాల వల్ల ఆ రోజు పాలు తాగితే ఔషదంగా పనిచేస్తుందని అని అన్నారు. ఆరోగ్యం శుభాలు కలుగుతాయని తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు సత్యనారాయణ వ్రతం చేయడం వల్ల శ్రేష్టమని పేర్కొన్నారు. శివకేశవుల అనుగ్రహం లభిస్తుందన్నారు. కార్తీక పౌర్ణమి రోజు సత్యనారాయణ వ్రతం ఉసిరి చెట్టు వద్ద దీపారాధన అన్నదానాలు, చేయడం వల్ల 100 జన్మల పుణ్యఫలం లభిస్తుందని పురుణాల ద్వారా తెలుస్తుందన్నారు. కార్తీక పౌరన్ణమి రోజులు తులసి లగ్నాలు భక్తిశ్రద్ధలతో చేసే కుటుంబ క్షేమం భార్యభర్తలు చక్కగా సౌభగ్యం కలుగుతుందని ప్రతీక అని తెలిపారు.

## పేదింటి బిడ్డల పెండ్లికి సర్కారు సాయం

### -పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

<u>పరకాల, నవంబర్ 6, ప్రభాతవార్త</u>



తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పక్షపాతిగా వారి సంక్షేమానికి నిత్యం పాటుపడుతుందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఆదివారం పరకాల నియోజకవర్గంలోని పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, సంగెం మండలాలు చెందిన 39మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను హనుమకొండలోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లిళ్ల సమయంలో పేద కుటుంబాలు అప్పులపాలు కాకుండా అన్ని వర్గాల ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసిఆర్ ప్రభుత్వం పని చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ సంక్షేమ ప్రభుత్వంగా పేరుగాంచిందని, సంక్షేమ పథకాలకు ఏ లోటూ రాకుండా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ పేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందంటే సీఎం కేసిఆర్ పనితీరుకు నిదర్శనం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, నాయకులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో టీఆర్ఎస్ సంబరాలు

<u>పరకాల, నవంబర్ 6, ప్రభాతవార్త</u>

మునుగోడులో టిఆర్ఎస్ విజయం సాధించిన నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. టిఆర్ఎస్ గెలుపుతో ఆ పార్టీ శ్రేణులు సంబురాల్లో మునిగిపోయారు. పరకాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసుధన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పటాకులు కాల్చుతూ... మిఠాయిలు పంచుకుంటూ.. డప్పు దరువులతో స్టెపులేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంగారు తెలంగాణ కోసం జరుగుతున్న కృషిలో భాగంగా ప్రజలు తమను దీవించారని అన్నారు. వివక్షాలను ప్రజలు నమ్మడం లేదని రుజువయ్యిందన్నారు. సీఎం కేసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు నమ్మారని, అందుకే ప్రతి ఎన్నికల్లోనూ విజయం చేకూరుస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని మునుగోడు ఓటర్లు దీవించారన్నారు. పార్టీ విజయం కోసం శ్రమించిన అందరికీ అభినందనలు తెలిపారు. మునుగోడులో అంచనాలకు తగ్గట్టుగానే ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఇప్పటికైనా బుద్ది తెచ్చుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలు తమపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. సీఎం కేసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్‌ను గెలిపించాయని చెప్పారు. అభివృద్ధి చేస్తున్న విషయాలను పట్టించుకోకుండా కేవలం రాజకీయ కోణంలో విమర్శలు చేయడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోయారని అన్నారు. ప్రజలకు సీఎం కేసిఆర్ నాయకత్వంపై విశ్వాసం ఉందని, వారు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అనైతిక



రాజకీయాలకు పాల్పడ్డారని అన్నారు. అందుకే ప్రజలు వీరికి గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ, వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు సమన్వయ కమిటీ సభ్యులు దగ్గు విజేందర్‌రావు, చందుపట్ల రమణారెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, పీఏసీపీఎస్ చైర్మన్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో గులాబి శ్రేణుల సంబరాలు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మునుగోడు ఉప పోరులో అధికార టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడంతో ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా గులాబి శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. కాగా కమలం, కాంగ్రెస్ పార్టీలు నిరాశ నెలకొంది. మునుగోడు ఉప ఎన్నిక సెమీ ఫైనల్‌గా భావించిన ప్రధాన పార్టీలు ప్రతిష్టత్మకంగా తీసుకున్న విషయం విధీతమే కాగా ఆదివారం ఉత్కంఠ భరితంగా కొనసాగిన కౌంటింగ్‌లో మొదటి రౌండ్‌లో టిఆర్ఎస్‌కు కొంత మెజార్టీ రాగా రెండు మూడు రౌండ్లలో కమలం పార్టీదే పై చేయి కాగా ఐదో రౌండ్ నుండి కారు స్పీడు స్పీడు పెంచగా అన్ని రౌండ్లలో గులాభి పార్టీదే పై చేయి అయి 11వేల మెజార్టీతో విజయం సాధించినప్పటికి కమలం పార్టీ అధికార టిఆర్ఎస్ పార్టీకి గట్టి పోటిఇచ్చిందనే చెప్పాలి. కాగా కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ కోల్పోయి కాకా వికలమైంది. కాగా నైతికంగా తమ పార్టే విజయం సాధించిందని కమలం శ్రేణులు పేర్కొంటుండగా కేంద్ర ప్రభుత్వం బిజెపి పెద్దలు ఎన్ని కుట్రలు పన్నినా తెలంగాణ ప్రజలు కేసిఆర్ వెంటనే ఉన్నారని టిఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. కారు



# ప్రజాతంత్ర విప్లవంలో భాగస్వాములు కావాలి

## సిపిఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి చంద్రన్న

చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

భూమి, భుక్తి కోసం సామ్రాజ్యవాద పెట్టుబడిదారుల దోపిడి విముక్తి కోసం చేపట్టే నూతన ప్రజాతంత్ర విప్లవాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఐఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న అన్నారు. అమరవీరుల సంస్మరణ వేడుకల్లో భాగంగా మండలంలోని కోనాపురం గ్రామంలో ఆదివారం అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ప్రజలకు మౌళిక వసతులు కల్పించడంలో పాలకులు విఫలం అయ్యారన్నారు. అధికార పార్టీలు, పెట్టుబడిదారి వ్యవస్థకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. దీంతో నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. దీనిపై ఉద్యమిచంపేందుకు ప్రజలు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ, చెన్నారావుపేట మండలాల సబ్‌డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, జవహార్‌లాల్, కత్తుల కొమురయ్య, అనిల్, కోటి, శివ, శోభక్క, వినోద, వీరు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రాజాపై అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త




ఎస్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి అన్ని రాజాపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు తోట చంద్రకళ డిమాండ్ చేశారు. ఆదివారం భారత జాతీయ మహిళా సమైఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో అక్రమ అరెస్టు నిరసిస్తూ జరిగిన కార్యక్రమానికి మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత అధ్యక్షతన వహించగా తోట చంద్రకళ మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు నిరసిస్తూ డిల్లీ జంతర్ మంతర్ వద్ద 2021లో బహిరంగ సభ నిర్వహించి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ గళం విప్పిని అన్ని రాజాపై అక్రమ కేసులు పెట్టడం బిజెపి నిర్బంధ విధానాలకు నిదర్శనమని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను అరికట్టలేని చేతగాని ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి ఉద్యమకారులను అనువదొక్కాలని చూస్తే ఉద్యమం మరింత ఎత్తున ఎగిసపడి మీ ప్రభుత్వాన్ని పడగొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు గడ్డం సంతోష, మియాపురం మాధవి, గడ్డం సరోజన, ఎండి పరివీణ, పాలకుర్తి సారమ్మ, కుండె స్రవంతి, రాధిక, ఎర్రబెల్లి సాంబ, మెంతుల వనజ తదితరులు పాల్గొన్నారు.

## 9న మండల సర్వ సభ్య సమావేశం

చెన్నారావుపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 9న నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపిడివో ప్రకాష్ తెలిపారు. వివిధ శాఖల వారిగా సమీక్షా సమావేశం ఉంటున్నందున మండల ప్రదేశీక సభ్యులు, సర్పంచ్‌లు ఆయా శాఖల అధికారులు సమావేశానికి సకాలంలో రావాలన్నారు.

## వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న పాలకులు

నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార దాహంతో వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య అన్నారు. ఆదివారం నెక్కొండలోని అంబేద్కర్ భవనం ముందు జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నెక్కొండ రెండో మహాసభకు హాజరై ఆయన మాట్లాడుతూ పోడు భూముల హక్కు పత్రాల కోసం ఇండ్లు లేని నిరుపేదల కోసం నిరంతరం పాటుపడే కార్మిక సంఘం పోరాటాలు ఆయన కొనియాడారు. ఉపాధిహామిలో పనిచేస్తున్న మేట్లను పునరుద్దరించి వారికి గౌరవ వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి లింగాల మల్లయ్య, మాదాసి యాకుబ్, వివిధ గ్రామాల మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న పాలకులు

నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార దాహంతో వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య అన్నారు. ఆదివారం నెక్కొండలోని అంబేద్కర్ భవనం ముందు జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నెక్కొండ రెండో మహాసభకు హాజరై మాట్లాడుతూ పోడు భూముల హక్కు పత్రాల కోసం ఇండ్లు లేని నిరుపేదల కోసం నిరంతరం పాటుపడే కార్మిక సంఘం పోరాటాలు ఆయన కొనియాడారు. ఉపాధిహామిలో పనిచేస్తున్న మేట్లను పునరుద్దరించి వారికి గౌరవ వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సమ్మయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి మల్లయ్య, మాదాసి యాకుబ్, వివిధ గ్రామాల మేట్లు తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన నల్లబెల్లి రమ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గిన్నెస్వామి, బొనగాని ఆగయ్య, కొలిపాక భాస్కర్, పెండ్యాల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, నవంబర్ 6, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో తెలంగాణ శ్రీసత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం ఆదివారం ప్రారంభించారు. ముందుగా శ్రీసత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి ఉచిత వైద్య సేవలను పొందాలన్నారు. అనంతరం 436 మందికి అన్ని రకాల వైద్య సేవలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు, శ్రీసత్యసాయిసేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, డాక్టర్లు భానుమూర్తి, మోహన్, జయసుధ, వనమాల, నగేష్, చేరాలు, కోఆర్డినేటర్లు సైదులు, రాజబాబు, అశోక్, అనిల్, సుందర్, శ్యామ్, సోమన్న, నిఖిత, దామోదర్‌రెడ్డి, కందుల కుమారస్వామి, బిక్షపతి, తొగరు వెంకటేశ్వర్లు, లింగమూర్తి, శ్రీహరి తదితరులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న నల్లబెల్లి ఎస్ఐ

నల్లబెల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెం శివారు చిన్నతండాకు చెందిన జాటోతు రజిత బోలోన్‌పల్లి సమీపంలోని కెనాల్ కాల్వ దగ్గర పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా వందకు ఫోన్ రావడంతో నల్లబెల్లి ఎస్ఐ ఎస్ రాజారామ్ హుటుహుటిన అక్కడికి చేరుకొని బాధితురాలుని భుజం మీద ఎత్తుకొని వచ్చి తన వాహనంలో వేసుకొని నర్సంపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. సంఘటనని చూసిన స్థానిక ప్రజలు నల్లబెల్లి ఎస్ఐ ఎస్ రాజారామ్ కానిస్టేబుల్ వేణును పలువురు అభినందించారు.

# నర్సంపేట వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని దాసరిపల్లి గ్రామంలో వల్లాల శైలజ మృతి చెందగా మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ పూలమాల వేసి నివాళ్లర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అంగడి సెంటర్లో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొడిగె కుమారస్వామిగౌడ్ గుండెపోటుతో మృతిచెందగా ఆయన ప్రార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయన వెంట పీఆర్‌టియు జిల్లా అధ్యక్షులు రవీందర్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గంప రాజేశ్వర్‌గౌడ్, శ్రీహరిగౌడ్, గంధం చంద్రమౌళిగౌడ్, అజయ్‌గౌడ్, అన్మ్యాస్‌గౌడ్‌బొడిగె కుమారస్వామిగౌడ్, కర్ణాకర్‌గౌడ్, రాక రాజలింగంగౌడ్, రాజేందర్‌గౌడ్, రాజుగౌడ్, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యతను కనబర్చాలి

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త



విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగంలో నైపుణ్యతను కనబర్చాలని నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా రగ్బి క్రీడ ఐదవ సబ్ జూనియర్ అండర్ 14 బాయ్స్, గర్ల్స్ సెలక్షన్స్ నర్సంపేట మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ప్రశంస పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడా రంగల్లో ఉన్నత స్థాయిలో రాణించాలని ప్రోత్సహించారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

నెక్కొండ, నవంబర్ 6, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహిత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అన్నారు. ఆదివారం నెక్కొండ మండల కేంద్రంలో దివంగత వైస్ వైస్‌ఎంపిపి రామారపు పుండరీకం జ్ఞాపకార్థం ఆయన భార్య రామారపు శోభ, కూతురు అల్లుడు తీగారపు గౌతమి రామకృష్ణ, మునుకుంట్ల మౌనిక అవినాష్‌ల సమక్షంలో స్థానిక నెక్కొండ చెరువు ప్రాంగణంలో వేప మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రామారపు లక్ష్మీనారాయణ, రామారపు భద్రయ్య, బొడ్డుపెల్లి రాజు, రామారపు శిరీష రాము, రామారపు రాము, రామారపు రమ, విజేందర్, మోరపాక విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద అవినీతి రాజకీయ విధానాలకు కమ్యూనిస్టుల ఐక్యతే ప్రత్యామ్నాయం

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

మతోన్మాద అవినీతి రాజకీయ విధానాలకు కమ్యూనిస్టు ఐక్యతే ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ ఐదవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నర్సంపేట పట్టణంలో పార్టీ కార్యకర్తలు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాన ఉన్న పేద ప్రజానికం అరుగాలం కష్టించిన పాలకుల విధానాల మూలంగా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితికి నెట్టివేయబడి ఆకలి దారిద్రం నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్నారని ఆకలి చావులు ఆత్మహత్యలు నేరాలు పెరిగాయని మరోవైపు కార్పొరేట్ శక్తులు పెట్టుబడుదారులు పాలకవర్గాల ఆస్తులు వేల కోట్ల రూపాయలు పెరిగిపోతున్నాయని అవినీతి అక్రమాలు ఊహించని రీతిలో జరుగుతున్నదని, సహజ సంపద చట్ట సభలు మెజారిటీ ప్రజానీకానికి దక్కకుండా ప్రయత్నిస్తూ అధికారాన్ని తన స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని మతోన్మాద బూర్జువ భూస్వామ్య పెట్టుబడిదారి అనుకూల పాలక పార్టీలు అధికారంలో ఉన్నంత వరకు ఇలాంటి పరిస్థితులు ఉంటాయని అన్ని తెలిసిన సీపీఎం, సీపీఐ లాంటి కమ్యూనిస్టు పార్టీలు తాత్కలిక ప్రయోజనాల కోసం వెంపర్లాడడం సరికాదని



సరైన ప్రత్యామ్నాయ కోసం దేశంలో కమ్యూనిస్టులు అధికారానికి రావడానికి కష్టజీవుల రాజ్యాన్ని నెలకొల్పడానికి దారులు చీలి ఉన్న ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని అందుకోసం ఎంసిపిఐ(యు) నిరంతరం కృషి చేస్తుందని ఆ దిశలో నవంబర్ 12 నుంచి 15 వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే ఐదవ జాతీయ మహాసభలు చర్చిస్తాయని అన్నారు. ఈ మహాసభలకు దేశంలోని 14 రాష్ట్రాల నుంచి 400 మంది ప్రతినిధులు, సౌహార్ధ ప్రతినిధులతో పాటు వివిధ కమ్యూనిస్టు పార్టీల జాతీయ నేతలు సంఘీభావంగా పాల్గొంటారని అలాగే భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంభ బాబురావు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఎల్లబోయిన రాజు, జన్ను రమేష్, డివిజన్ కమిటీ సభ్యులు అనుమాన్ల రమేష్, కర్నే సాంబయ్య, నాగెల్లి భాస్కర్, తుడుం అనిల్, పాషా రతన్, ఘటికె కోటేశ్వర్, సరిబొమ్మల భాస్కర్, కేశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో టిఆర్ఎస్ సంబరాలు

నర్సంపేట, నవంబర్ 6, ప్రభాతవార్త

మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడంతో నర్సంపేటలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. పట్టణంలోని వరంగల్ రోడ్డు అమరవీరుల స్థూపం వద్ద టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పట్టణ యూత్ అధ్యక్షుడు దుశ్యంత్‌రెడ్డి, నాయకులు, మండల శ్రీనివాస్, సారంగపాణి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, రావుల సతీష్‌లతో పాటు గ్రంధాలయ జిల్లా డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

నెక్కొండ మండల కేంద్రంలో మునుగోడు ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపుఖరారును ఉద్దేశించి అంబేద్కర్ సెంటర్లో సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ సంబరాల్లో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో నెక్కొండ ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అద్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, సంగాని సూరయ్య, గుంటుక సోమయ్య, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎండి. మహబూబ్‌పాషా, చల్ల చెన్నకేశవరెడ్డి, కొణిజెటి బిక్షపతి, కారింగుల సురేష్, మాదారపు రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. మునుగోడు శాసన సభ ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించడం పట్ల ఆ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. టిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ వైస్ ఎంపిపి కందికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి విజయోత్సవ నినాదాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపిపి జన్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్, యువ నాయకుడు కంది కృష్ణచైతన్య, మండల కోఆప్షన్ గఫర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్, నరేందర్, రాంబాబు, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



### ఖానాపురంలో....

మునుగోడు ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని హనుమాన్ సెంటర్ నుండి కింది బస్టాండ్ వరకు బాణాసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించి ఘనంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ 11వేల మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నల్లబెల్లి బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని మిఠాయిలు పంచుకొని బాణా సంచాపేల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పార్టీ ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జి మామిండ్ల చిన్న మోహన్‌రెడ్డి, సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఎంపిటిసి జన్ను జయరావ్, కోఆప్షన్ సభ్యురాలు ఎండి. నజీమా నన్నె సాహెబ్, ఎల్లస్వామి, అశోక్, చేరాలు, సుభాష్, వీరస్వామి, నవీన్, రాజన్న, సుధాకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో...

మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ప్రభాకర్‌రెడ్డి గెలుపొందని సందర్భంగా మండలంలోని గిర్నిబావి- వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై టిఆర్ఎస్ శ్రేణులు టపాసులు కాల్చి స్వీట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినే రాజేశ్వర్‌రావు, నాయకులు ఆరె జైపాల్‌రెడ్డి, తుమ్మలపల్లి మహేందర్, బొమ్మగాని వెంకటేశ్వర్లు, మేర్గు రాంబాబు, సింగతి రాజన్న, ఒడేటి తిరుపతిరెడ్డి, పిండి కుమారస్వామి, ముదురకోల కృష్ణ, తోటకూరి రాజు, శంకేషి కమలాకర్, నీలం పైడయ్య, ఎట్టబోయిన స్వామి,



ఊరటి మోపాల్‌రెడ్డి, మోడెం విద్యాసాగర్, తుమ్మలపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీతోనే దేశాభివృద్ధి

**తెలంగాణలో కాంగ్రేస్‌కు టిఆర్ఎస్ పోటీ**

**బిజెపి పాలనతో దేశం భ్రష్టు పట్టింది**

**రాహుల్ గాంధీ జోడో యాత్ర చారిత్రాత్మకం**

**ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి**

*వెంకటాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త :*

కాంగ్రేస్ పార్టీతోనే భారత దేశాభివృద్ధి జరుగుతుందని ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్ గ్రామంలోని తన నివాసంలో ఆదివారం ప్రభాతవార్తతో పలు అంశాలపై సుధీర్ఘంగా మాట్లాడారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీలు దొందు దొందేనని, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆయన అనా న్నరు. దేశంలో బిజెపి పాలన పారిశ్రామికవేత్తల కు కొమ్ముకాసే విధంగా ఉందని ఆయన తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనలో సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని, జీఎస్టీ, నిత్యావసర వస్తులు, గ్యాస్, డీజీల్, పెట్రోల్ ధరలను ఊహించని రీతిలో పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. నల్లధనం వెలికి తీస్తానని పాత కరెన్సీని రద్దు చేసి కొత్త కరెన్సీని ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేసారే తప్పా ప్రజలకు ఒరిగిందేమి



లేదని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల పేరుతో దేశంలోని సామాన్య నిరుపేద ప్రజలు, నిరక్షరాస్యులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన సక్రమంగా లేదని, కుటుంబ పాలన కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు పథకం, గిరిజన బంధు పథకాలన్ని ప్రజలను మోసం చేయడానికేనని ఆయన తెలిపారు. కాంగ్రేస్ పార్టీ దేశంలో చేసిన అభివృద్ధి చరిత్రలో ఏ పార్టీ చేయలేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర అనేది చారిత్రాత్మకమని, దేశంలోని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేయడంతో కాంగ్రేస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రేస్ పార్టీకి పట్టం కట్టడం, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని భగవాన్ రెడ్డి తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే ధాన్యం గిట్టుబాటు ధర కి ్వంటాలకు రూ. 2500 లు చెల్లించడం, ఏక కాలంలో రుణమాఫీ రూ. 2 లక్షల వరకు చేస్తుందని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేపడుతుందని భగవాన్ రెడ్డి స్పష్టం చేశారు.




# లక్ష్మీదేవిపేటలో బిఆర్ఎస్ సంబరాలు

**భవిశ్యత్తు భారతదేశ ప్రధాని కేసిఆర్**

**జడ్పీ చైర్మన్ చిందించిన రక్తం వృథా కాలేదు**

**బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్**

*వెంకటాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మునుగోడు గెలుపు సంబరాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



అంబేద్కర్ సెంటర్‌లో నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ఎన్నికల్లో ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా కేసిఆర్ వెంటే ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ధి పనులే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాయని ఆయన తెలిపారు. మునుగోడులో శాంతి యుతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్మన్ జగదీష్ పై దాడి చేయడం హేయమైన చర్యని ఆయన పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్ చిందించిన రక్తం వృథా కాలేదని, బిజెపి గుండాలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ప్రతి పక్ష పార్టీలకు బిఆర్ఎస్ విజయం ఒక గుణపాఠమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు కుమార స్వామి, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము, తెరాస మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, వార్డు సభ్యులు పెరుమాండ్ల పున్నం, సీనియర్ నాయకులు పత్రి దశరథం, అల్లం కుమారస్వామి, ఎంబటి సదయ్య, మడిపోజు లక్ష్మీపతి, అంతగిరి రాజయ్య, బొడ్డుపల్లి స్వామి, గొర్రె గట్టయ్య, అంతటి మొగిలి, పత్తి రవి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు గెలుపుపై బిఆర్ఎస్ సంబరాలు

**ములుగులో ఉత్సాహంగా కార్యకర్తలు**

**కేసిఆర్ సంక్షేమ పథకాలే గెలిపించాయి**

**గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్**

*ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త :*

మునుగోడు ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపొందటంతో ములుగులో ఆ పార్టీ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు పట్టణంలో సంబరాలు నిర్వహించారు. సీ ్వట్లు పంపిణీ చేసి బాణా సంచాలు కాల్చి జై కేసిఆర్, జై కేటిఆర్, బిఆర్ఎస్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో బిజెపి పార్టీని బొందపట్టి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలిపించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. బిజెపి అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఓటమి పాలయ్యాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులు గతంలో ఏ పార్టీ చేయలేదని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ మునుగోడు ప్రజలు చైతన్యవంతమై బిజెపి కుట్రలు, కుతంత్రాలను నమ్మకుండా బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టారని ఆయన తెలిపారు. భారతదేశాన్ని మంచి నిర్మాణాత్మక దేశంగా చేయడానికి కేసిఆర్ బిఆర్ఎస్ జాతీయ పార్టీ స్థాపించారని అన్నారు. దేశం అభివృద్ధి కోసం కేసిఆర్ చేస్తున్న కృషిలో తామంతా భాగస్వాములవుతామని ఆయన తెలిపారు. ఈ సంబరాల్లో ఎంపీటీసీల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వేల్పూరి సత్యనారాయణ రావు, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, నాయకులు రమేష్ రెడ్డి, నాజర్, మేరుగు సంతోష్, బుల్లెట్ ఓదెలు, చెన్న విజయ్, పాల్గొన్నారు.





# టీఆర్ఎస్ విజయోత్సవ సంబరాలు

**మునుగోడు ఫలితంతో టీఆర్ఎస్ శ్రేణుల జోష్**

*ఏటూర్‌నాగారం, నవంబర్ 6, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్దగల తెలంగాణ విగ్రహం వద్దం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మునుగోడు ఎన్నిక ఫలితంతోఆదివారం విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుతూ ఆనందోత్సవాలతో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోష్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పనిన్నా ప్రజలు టీఆర్ఎస్ పార్టీకే బ్రహ్మరథం పట్టారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి గెలుపుకు సుముఖం అయిందన్నారు. తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్ వెంటే ఉన్నారని మరో సారి రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిటీసీ కుమ్మరి స్వప్న చంద్రబాబు ,మాదరి రామయ్య, జాడి భోజారావు, ఖాజా పాషా, సర్దార్ పాషా, ఈసం స్వరూప, బండి లక్ష్మీ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు సూర్యనారాయణ**

*వెంకటాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త :*

ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి, టీపీసీసీ సబ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అధ్యక్షతన వెంకటాపూర్ మండలంలోని సుబ్బక్కపల్లె గ్రామ కమిటీ ఆదివారం ఏరగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ధరంసోత్ గోవింద్ నాయక్, ఉపాధ్యక్షులుగా బండారి జంపయ్య, ప్రధానకార్యదర్శిగా గుంటి దేవెందర్, యూత్ అధ్యక్షులుగా పోడేటి జగదీష్, ఉపాధ్యక్షులుగా బండారి అంబేద్కర్, ప్రధానకార్యదర్శిగా భూక్య రాహుల్, ఎస్టీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా భూక్య రాజేష్, ఉపాధ్యక్షులుగా అజ్మీర గోపాల్ సింగ్, ప్రధానకార్యదర్శిగా లావుడియా ప్రతిరాం, ఎస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా బండారి దేవెందర్, ఉపాధ్యక్షులుగా బండారి విష్ణు, ప్రధాన కార్యదర్శిగా బొట్ల గణేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నగావత్ సుమన్, ఎసీ ్ట సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్, యూత్ మండల అధ్యక్షులు జాటోత్ గణేష్, ఎస్సీ సెల్ మండల మైస ప్రభాకర్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సుక్రు, భౌసింగ్‌పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు బొడ్డు రామన్న సీనియర్ నాయకులు కోడూరు రమేష్, ధరం సోత్ రమేష్, అజ్మీర సూరా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# తెరాసలో భగ్గుమన్న వర్గ విభేదాలు

## మునుగోడు ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు

## మానుకోటలో చీలిపోయిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయులు

## ఎవరికి వారే సంబురాలు జరుపుకున్న నాయకులు

## సంబురాలకు దూరంగా ఉన్న మంత్రి, ఎంపీల వర్గాలు

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఉత్కంఠంగా ఎదురుచూసిన మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలలో అధికార పార్టీ టీఆర్ఎస్‌కు ప్రజలు అనుకూల తీర్పు ఇవ్వడంతో ఒక్కసారిగా టీఆర్ఎస్ శ్రేణులు వారి వారి ప్రాంతాలలో సంబురాలు ఆదివారం జరుపుకున్నారు. దీనిలో భాగంగానే మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుల వర్గీయులు ఎవరికి వారే బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ ర్యాలీలు నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. దీనికితోడు రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంటు సభ్యురాలు మాలోతు కవితలకు సంబంధించిన వర్గీయులు ఈ సంబురాలలో పాల్గొనలేదు. దీంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గాలకు చెందిన నాయకులు ఎవరికి వారే సంబురాల్లో పాల్గొన్నారు.

అయితే స్వయంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, తన అనుచరులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్, ఇందిరాగాంధీ సెంటర్, నెహ్రూసెంటర్, ఏరియా ఆసుపత్రి, రైల్వేస్టేషన్ సెంటర్, ఫారెస్టు ఆఫీసు, వివేకానంద సెంటర్, ఆర్టీసీ బస్టాండు వరకు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. అదే సమయంలో ఇందిరాగాంధీ సెంటర్‌లో ఎమ్మెల్సీ రవీందర్ రావు వర్గీయులు సంబురాలు జరుపుకుంటున్న క్రమంలో ఎమ్మెల్యే వర్గానికి సంబంధించిన నాయకులతో ద్విచక్ర వాహనాలను నిలుపుదల చేయకుండా అక్కడ నుండి వెళ్లిపోయారు. ఏదేమైనా ఏదేమైనా టీఆర్ఎస్‌లో ముదురుతున్న వర్గ విబేధాల వలన మహబూబాబాద్ ప్రాంతంలో పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఎక్కువగా ఉంటుందని పలువురు చర్చించుకంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జెర్రిపోతుల వెంకన్న, మంగళంపల్లి కన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సూదగాని మురళి, యడ్ల వేణుమాధవ్, అశోక్ నాయక్, గంధం ఉప్పలయ్య, గద్దె రవి, తదితరులు పాల్గొన్నారు.





# కేసిఆర్ వెంటే తెలంగాణ ప్రజలు

## ఎన్నికలేవైనా విజయం గులాబి పార్టీదే

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

నాటి ఉద్యమ నేత, నేటి ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నారనడానికి మునుగోడు ఉప ఎన్నిక టిఆర్ఎస్ విజయమే నిదర్శనమని ఎన్నికలేవైనా విజయం మాత్రం గులాబీ పార్టీదే అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిత్రపక్ష పార్టీలైనా సీఎం, సిపిఐ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు వినూత్నమైన ప్రజా సంక్షేమ పథకాలు చేపడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శంగా నిలుపుతున్నారని వినయ్‌భాస్కర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో వెనుకకు నెట్టివేయబడిందని సబ్బండ వర్గాలను ఒకే వర్గాలపైకి తీసుకొచ్చి తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాన వేసుకొని రాష్ట్రం సాధించారని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చాలనే ధ్యేయంతో ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజలకు తెలంగాణ సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ అని వినయ్‌భాస్కర్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఒరుగబెట్టింది ఏమి లేదని తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్కటికి నెరవేర్చడం లేదని అందుకే బిజెపి పార్టీకి మునుగోడు ఉప ఎన్నికల్లో మునుగోడు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని వినయ్‌భాస క్కర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎమ్మెల్యే కొనుగోళ్ల వ్యవహారాన్ని తిప్పి గొట్టగలిగామని బిజెపి ప్రభుత్వం కుట్రలు ఇప్పటికైనా మానుకొని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి అనుగుణంగా అభివృద్ధిలో పాలుపంచుకోవాలని హితువులు పలికారు. వరుసగా జరిగిన ఉప పోరులో మూడు స్థానాల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించామని దేశంలో కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రాభోయే రోజుల్లో విస్తరిస్తుందని దేశ ప్రజలు కేసిఆర్ పాలనను కోరుకుంటున్నారని వినయ్‌భాస్కర్ అన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎగిరేది గులాబి జెండే అని హ్యాట్రీక్ సాధించి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోను దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ చక్రం తిప్పుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నగర టిఆర్ఎస్ కార్పొరేటర్లు, సిపిఐ, సిపిఎం నగర నేతలు పాల్గొన్నారు.



# మాడ్యూల్ మెగా లీగల్ అవేర్నెస్ క్యాంపు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జే.ఉపేందర్‌రావు అధ్యఓతన నాల్సా పేదరిక నిర్మూలన కొరకు ప్రభావంతమైన అమలు పథకం 2015 అనే అంశంపై నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని అంబేద్కర్ హాల్లో మాడ్యుల్ మెగా లీగల్ అవేర్నెస్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కే.రాధాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ద్వారా అందుతున్న న్యాయసేవల గురించి ప్రభుత్వాలు పేదవారికి అందిస్తున్న పథకాలు సకాలంలో అందక పోయిన వారికి, న్యాయ సేవాధికార సంస్థ ఏ విధంగా వారికి సహాయం చేస్తున్నారో తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ సెక్టార్సులలో ఉన్న పథకాల గురించి మారుమూల గ్రామాలలోని ప్రతి వారికి వాటిని తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద ఉన్నదని, అలాగే ప్రభుత్వ అధికారులు గ్రామాలలో పనిచేసే అంగన్వాడీ కార్యకర్తలు మెప్మాసిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, ఆశా వర్కర్లు, ఫారా లీగల్ వాలంటీర్లు, ప్యానెల్ న్యాయవాదులు, అలాగే అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేసే వారు జిల్లా న్యాయ సేవా సంస్థలతో కలిసి విస్తృతంగా ప్రచురింపచేసి, పేదవారికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందేవిధంగా ప్రయత్నం చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖలలో పనిచేసేవారు జిల్లా న్యాయసేవ అధికార సంస్థలతో కలిసి న్యాయ సేవాధికార సంస్థల విధులను విస్తృతంగా ప్రచారం చేయవలసిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖలలో పనిచేసేవారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలతో కలిసి న్యాయ సేవాధికార సంస్థల విధులను విస్తృతంగా ప్రచారం చేయవలసిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మారుమూల గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు.









## రక్తదానంలో ఆదర్శంగా నిలుస్తున్న

# కౌన్సిలర్ దంపతులు

## 85సార్లు రక్తదానం చేసిన మల్లిగారి రాజు





**జనగామ టౌన్, నవంబరు 6, ప్రభాతవార్త:**

అన్నిదానాల్లో కెల్లా రక్తదానం ఎంతోగొప్పది.. ఆ రక్తదానంను అనేకసార్లు చేసి అందరి మన్ననలు పొందుతున్నారు జనగామ పట్టణంలోని 13వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ భర్త మల్లిగారిరాజు. సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మనం ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలు కాపాడుతుంది. ప్రమాదాల్లో చనిపోతున్నవారు కొందరైతే తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చేరి రక్తం అందక చనిపోయేవారు ఎక్కువమందే ఉన్నారు. రక్తం దానం చేయడానికి భయపడే వారిని చూశాం కానీ బాధితుల బాధలు, ఇబ్బందులు కళ్లారా చూసిన కౌన్సిలర్ చంద్రకళ భర్త రాజు అప్పటి నుంచి ఇప్పటివరకు అనగా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా 85సారి రక్తదానం చేసి అనేకమంది ప్రాణాలు దక్కించారని, ఇది చాలా అద్భుతమైన విషయమని డీసీపీ సీతారాం కొనియాడారు. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో ఆయన వైరస్ బారిన పడి ఆ తరువాత కోలుకొన్న కోవిడ్‌బాదితులకు మూడుసార్లు ప్లాస్మా అందించారన్నారు. రాజు అప్పటి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి చేతులమీదుగా కూడా సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఇలా కలెక్టర్లు, పోలీసు అధికారుల నుంచి సత్కారాలు పొందిన రాజు రక్తదానంచేసి అందరి ఆదరాభిమానాన్ని పొందుతున్నారు.

# వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు



**జనగామ, నవంబరు6, ప్రభాతవార్త:**

శివకేశవులకు ప్రీతికరమై, ఆధ్యాత్మిక మాసమైన కార్తీక మాసం సందర్భంగా జనగామజిల్లాకేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రముఖ వేదపండితులు మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా సామూహిక సత్యనారాయణ వ్రతములు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలుగా దేవాలయంలో నిర్విఘ్నంగా సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్నామని, భక్తులు కమిటీ సభ్యుల సహకారంతోకార్తీక మాస ఉత్సవాలను విజయవంతంగా పూర్తిచేసినట్లు తెలిపారు. భక్తులు వ్రతంలో పాల్గొని సత్యనారాయణ స్వామిని సేవించి భగవత్కృపను పొంది తరిస్తున్నారన్నారు.

పూజా కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు గజ్జెల నర్సిరెడ్డి, కందాడి మల్లారెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, పాశం శ్రీశైలం, యెలసాని రాంబాబు, కుర్రెముల సత్యనారాయణ, దోర్నాల వేణు, హనుమారెడ్డి, కళ్లెం నాగరాజురెడ్డి, మోహన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మైలారం చంద్రమౌళి, ఉమాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి

## ..66వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్

*హసన్‌పర్తి నవండరన06, ప్రభాతవార్త:*

హసన్‌పర్తి మండలంలోని 66వ డివిజన్ ప్రజలకు అందుబాటులో గౌడ కులస్తులకు ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానిక వర్దన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరూరి రమేష్ కృషి ఎనలేనిదని మరువలేనిదని 66వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్ అన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మానానికి శంకుస్థాపన జరిగినప్పటి నుండి ఎమ్మెల్యే బిజీగా ఉండడంతో ఆలయ కమిటీ సభ్యులు కలవ లేదని ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ సబ్యులతో కలసి శాలువాతో ఘనంగా సన్మానించి పూలబోకేతో సత్కరించినట్లు



తెలిపారు. అర్చకులతో సంప్రదించి ఆలయం ప్రారంభం కు సంబందించి వివరాలు తెలియ జేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడకుల పెద్దమనిషి వల్లాల గణేష్, వల్లాల యాదగిరి, బొనగని రఘుపతి, మడ్డి శ్రీను, ఆనెల్లి శ్రీను, దొనికల సారంగపాణి, బొనగాని కుమారస్వామి, వల్లాల అశోక్, వల్లాల యుగెందర్, వల్లాల రాజేందర్, జనగని సంపత్, ఆరెల్లి చేరాలు, యూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు విజయం ప్రజల ఆత్మగౌరవ విజయం

## -అహంకారానికి, అభివృద్ధే సమాధానం

## -వరంగల్ తూర్పులో అంబరాన్నంటిన సంబరాలు

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

మునుగోడులో జరిగిన ఈ ఉప ఎన్నికల్లో తమ విచక్షణతో, తెలివైన నిర్ణయం తీసుకున్నారని 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో జరిగిన ఉప ఎన్నిక ఫలితాలో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం వరంగల్ చౌరస్తాలో 28వ డివిజన్ కార్పోరేటర్ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే జననేత నన్నపునేని నరేందర్ ప్రచారం చేసిన చౌటుప్పల్‌లో టీఆర్ఎస్ భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఇది ప్రజాస్వామ్య



విజయమని మునుగోడు ప్రజల నిర్ణయంతో సీఎం కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నారని మరోసారి ఋజువైంది టీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులో కూడా చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఈ హైట్రిక్ విజయమే ఋజువు చేసిందన్నారు. ఎప్పటికైనా తెలంగాణలో కారుదే విజయంగా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్షగా ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అలాగే బీజేపీ పై బీఆర్ఎస్ తొలి విజయంగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఇందులో భాగంగా కార్పోరేటర్లు మాట్లాడుతూ మునుగోడు విజయంతో దేశంలో బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలయిందని మునుగోడులో అన్ని పార్టీలకు గుణపాఠం చెప్పిన ప్రజలు కుట్రలు కుతంత్రాలతో ప్రభుత్వాలను కూలదోస్తున్న బీజేపికి ఓటుతో మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలంగాణలో బీజేపి కుట్రలు చెల్లవని తెలంగాణ ప్రజలు గుజరాత్ గులాంలు కాబోరని తేల్చి చెప్పిన మునుగోడు ప్రజలకు ఈ విజయం అంకితమని, అలాగే సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్‌లు తెలంగాణలో చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని పట్టం కట్టిన మునుగోడు ప్రజలకు అభినందనలు తెలియజేశారు. అనంతరం వరంగల్ చౌరస్తాలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డప్పులు వాయిస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కార్పోరేటర్లు దిడ్డి కుమార స్వామి, చింతాకుల అనిల్ కుమార్, ఆకుతోట రామతేజస్వినీ శిరీష్, కావటి కవిత, భోగి సువర్ణ సురేష్ వస్కుల బాబు, పోశాల పద్మ స్వామి గౌడ్, చైర్మన్ డాక్టర్ హరి రమాదేవి, టీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, గోరంట్ల మనోహర్, సీతారాం, శివరాజ్ కిరణ్ కుమార్, నాగరాజు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖులకు ఘన సన్మానం

*హసన్ పర్తి నవంబర్ 6ప్రభాతవార్త:*



ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన శ్రీ అచ్చ సుదర్శన్, వాసవి క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన అప్పని శంకర్ లకు శ్రీ మిత్ర మండలి ఎస్.ఎస్.సి బ్యాచ్ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఆకుతోట రమేష్ మాట్లాడుతూ విధ్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో ముఖ్యము అదే విధంగా ఒక కుల సంఘ అబివృద్ధిలో అధ్యక్షుని పాత్ర కూడా అంతే ముఖ్యం అని సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మిత్ర మండలి సభ్యులు బెనికి సురేష్, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్ధమ్మ కిషోర్, గోపరాజు, బిక్షపతి ప్రకాష్, మెర్గు కిషన్, నల్ల రాజు,ఎల్ఐసి రమేష్, కామారపు బాలకృష్ణ, గడ్డం రవీందర్, మాటేటి కుమారస్వామి, వరుస రాజేంద్రం, కుమారప్వామి ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా పొదుపు సంఘాలు అభివృద్ధి చెందాలి

*మామునూర్ నవంబర్ 06, ప్రభాతవార్త:*



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామం గాడిపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మహిళా పరస్పర పొదుపు సంఘాల మహాసభకు స్థానిక కార్పోరేటర్ గద్దెబాబు ముఖ్య అథిదిగా హజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పొదుపు ద్వారా ఆర్ధికంగా బలోపేతం కావాలని కుటుంబ కర్చులు తీర్చుకుంటూ మందుకు వెల్లడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు. మహిళలు సంఘాలతో ఆర్ధికంగా ఎదిగి తోటి వారికి ఆదర్శనీయంగా నిలవాలని అన్నారు. అనంతరం మహిళా సంఘాల నాయకురాల్లను శాలూతో ఘనంగా సన్మానించాను. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి డైరెక్టర్ తుమ్మ రవిందర్, పాక్స్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, సోల్తి నరరేందర్, వాగ్దేవి రాఘవేందర్ రెడ్డి, దొంతి కృష్ణారెడ్డి, జనుపాల రాంబాబు, పసుపూరి నవీన్, టోని, రవిందర్, రాజు,పాల్గొన్నారు




# బొల్లికుంట గ్రామంలో ఉచిత మెగా వైద్యశిభిరం

## ..స్థానిక కార్పోరేటర్ గద్దెబాబు



*మామునూర్ నవంబర్ 06, ప్రభాతవార్త:*

గ్రేరర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో ఉచిత మెగా వైద్యశిభిరం స్థానిక కార్పోరేటర్ గద్దెబాబు ప్రారంబించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో మంచి కార్యక్రమాలు పేదలకోసం చేస్తున్న డా.ఆకారపు రాజగోపాల్ సేవలు అబినందనీయమని ఇలాంటి ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించడం సంతోషమని స్ధానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.సి డైరెక్టర్ తుమ్మ రవిందర్, పాక్స్ వైస్ చైర్మన్ సోల్తి భూమాత, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సోల్తి నరేందర్, పసునూరి నవీన్, దొంతి వీరారెడ్డి, పసునూరి శ్రీకాంత్, స్తానిక ప్రజలు పాల్గొన్నారు.

# అటికం రవీందర్ గౌడ్ కు సర్ధార్ పాపన్న గౌడ్ జాతీయ అవార్డు

*హసన్‌పర్తి నవంబర్6ప్రభాతవార్త:*



మండలానికి చెందిన 55వ డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్ గౌడ్ కి బహుజన సాహిత్య అకాడమీ వారు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ అవార్డు కు ఎంపికయ్యారు. వారికి ఈ సందర్భంగా జాతీయ అవార్డును మంజూరు పత్రాన్ని గజాల గోవర్ధన్ రాష్ట్ర అవార్డు సెలెక్షన్ కమిటి సభ్యులు చేతుల మీదుగా అందచేయడం జరిగింది. శ్రీ అటికం రవీందర్ గౌడ్ ఈ నెల నవంబర్ 13న దేశ రాజధాని అయినా న్యూఢిల్లీ లో 26 రాష్ట్రాల బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల మహసభ వేదిక పై ఇట్టి అవార్డు ను అందుకోబోతునట్టు గజాల గోవర్ధన్ ప్రకటించారు.

# ఎల్కతుర్తిలో విజయోత్సవ సంబరాలు

*ఎల్కతుర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద మండలపార్టీ అధ్యక్షులు గోడిశాల ముఖ్య అతిథులుగా హన్మకొండ జిల్లా పర్షత్ డాక్టర్ సుధీర్‌కుమార్ హాజరైనారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘనవిజయం సాధించడం తెలంగాణ రాష్ట్ర ప్రజల విజయంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు రైతు బంధు సమితి మండల అధ్యక్షులు పొరెడ్డి రవీందర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి టీఆర్ఎస్వీ హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ గుండేటి సతీష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు పిట్టల మహేందర్ వెంకటేష్ యాదవ్ బొంకూరి భద్రయ్య జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# పాఠశాలల్లో విద్యాబోధన కుంటుపడింది

## -డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇప్పరాంరెడ్డి

*జనగామ టౌన్, నవంబరు 6, (ప్రభాతవార్త):*

పాఠశాలల్లో మౌళికవసతులు కల్పించకుండా తొలిమెట్టుద్వారా భాషా, గణిత అభ్యసన సామర్థ్యాలను సాధించడం సాధ్యమయ్యేపని కాదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ వద్దగల ప్రభుత్వ పాఠశాలలో డీటీఎఫ్ ఉపాధ్యాయులసంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి హాజరై మాట్లాడుతూ పాఠశాలల్లో తరగతికో గదిని, తరగతికో ఉపాధ్యాయుడిని కేటాయించి మౌళిక వసతులను కల్పించకుండా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమమైన తొలిమెట్టు ద్వారా భాషా, గణిత అభ్యసన సామర్థ్యాలను సాధించడం సాధ్యమయ్యే పనికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విషయ బోధకుల కొరతతో విద్యాబోధన కుంటుపడిందని ఆందోళన వ్యక్తంచేశారు. కేజీబీవీలలో పూర్తిస్థాయి వార్డెన్‌లనునియమించి పర్యవేక్షించకపోవడంతో పలు సమస్యలు తలెత్తి విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతున్నారని విచారం వ్యక్తంచేశారు. సకాలంలో వేతనాలు అందక, మెడికల్, జీపీఎఫ్ బిల్లులు నెలల తరబడిగా పెండింగ్‌లో ఉండడంతో ఉపాధ్యాయులు మానసికంగా ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలన్నారు. అధ్యాపక జ్వాల సంపాదక వర్గ సభ్యురాలు కళావతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో జిల్లా విద్యాశాఖాధికారి స్పందన సరిగా లేదని, అవినీతికి పాల్పడిన మండల విద్యాధికారి అప్పడి చంద్రారెడ్డిని కాపాడే బాధ్యతను తీసుకున్నట్లుగా ఉందని అందుకే విచారణాధికారి విచారణ రిపోర్టుకు భిన్నంగా పైఅధికారులకు సమాచారం ఇచ్చి నామమాత్రపు చర్యలు తీసుకునేలా చూశారని ఆరోపించారు. ఉపాధ్యాయుని సర్వీస్ పుస్తకంలో టాంపరింగ్‌చేసి లేని సెలవులను సృష్టించి తనపరిధికి మించి సెలవులను మంజూరు చేయడమే కాకుండా హాజరు పట్టికలో వేసిన ఓసీఎల్స్‌పై ఉపాధ్యాయుడు సంతకం చేసిన పట్టించుకోని ఎంఈవో చంద్రారెడ్డిని విధులనుంచి తప్పించాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో జిల్లా డీటీఎఫ్‌కు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## హ్యూమన్ రైట్స్ మండల కమిటీ ఎన్నిక

*పాలకుర్తి, నవంబరు6, (ప్రభాతవార్త):*

మండల మానవ హక్కులు సమాచార మక్కు నూతన కమటీని







ఎన్నుకున్నారు. ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగిన సంఘం జిల్లా స్థాయి సమావేశంలో సంస్థ ఫౌండర్ ప్రశాంత్ నూతన కమిటీని నియమి ంచినట్లు సంఘం నాయకులు చెప్పారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎస్ .దీపక్, ప్రధాన కార్యదర్శిగా ముచ్చింతల ప్రసాద్‌రావు, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా కె.కుమాం స్వామిలను నియమించినట్లు ఆయన తెలి పారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో లంచగొం డితనం అన్యాయాలను ఎదురించే విధంగా ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు.

## మునుగోడులో విజయంపట్ల సంబరాలు

*జనగామటౌన్, నవంబరు6, (ప్రభాతవార్త):*

మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్యఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని చౌరస్తాలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోకల జమున లింగయ్యమాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలతోనే మునుగోడులో విజయం సాధించినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో జనగామ పట్టణ నాయకులు సిద్దిలింగం, కౌన్సిలర్ సమ్మద్ పాల్గొన్నారు.

– శామీర్‌పేటలో...:

జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస విజయాన్ని కాంక్షిస్తూ జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మునుగోడు గడ్డ టీఆర్ఎస్ అడ్డా అని అభవృద్ధికి పట్టం కట్టిన మునుగోడు ప్రజానీకం అన్నారు. కేసీఆర్ సంక్షేమ పాలనకే జనం జైకొట్టిందన్నారు. కార్యక్రమంలో తెరాస కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## తెరాస గెలుపుతో మండలంలోసంబరాలు

*జఫర్‌గడ్, నవంబరు6, (ప్రభాతవార్త):*

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపొందడంతో మండలకేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల



మేరకు ఎంపీటీసీ జ్యోతి రజిత, యాకయ్య, ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి మొగిలి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, యూత్ అధ్యక్షుడు చైతన్య, తాటికాయల నర్సింగం, ఇల్లందుల రాజు, కుంటల యాకనందం, బాబు తోటరమేష్,బ్రహ్మం చిలుపరి మల్లేశం, బల్లెపు రవి, అనిల్, సాకిసురేష్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్

*జఫర్‌గడ్, నవంబరు6, (ప్రభాతవార్త):*

మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ సువర్ణ అయోధ్య, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య ప్రారంభించారు. మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో సీఎస్ఆర్ కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ వారి నిధుల నుంచి సుమారు 2కోట్ల 13లక్షలు గ్రామంలో వివిధ కూడళ్లు, మట్టిరోడ్డు ఉండడంతో గ్రామం మొత్తంలో 32బిట్లు సీసీరోడ్ల పోయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయిని నరేష్ వార్డుసభ్యులు ప్రసాద్, బుర్ర యాకయ్య, లక్ష్మయ్య, మధు, మధులత, గ్రామసిబ్బంది రోడ్లను ప్రారంభించారు. వారి నిధులనుంచి రూ.2.13కోట్లు, 32 బిట్లు సీసీరోడ్ల పనులను ఆదివారం సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య ప్రారంభించారు. కొడారి కనకయ్య, ఉపసర్పంచ్ నాయిని నరేష్, వార్డుసభ్యులు ప్రసాద్, బుర్ర యాకయ్య, లక్ష్మయ్య, మధు, మధులత, గ్రామసిబ్బంది రోడ్లను ప్రారంభించడం జరిగింది.



## ఉమామహేశ్వర దేవాలయంలో ఘనంగా సూర్యనారాయణ వ్రతం

*జనగామ కల్చరల్, నవంబరు6, (ప్రభాతవార్త):*

జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం సూర్యనారాయణ వ్రతం నిర్వహించడం జరిగింది. అలాగే శివపార్వతులకు అభిషేకము, పూలు, పండ్లు, నైవేద్యం సమర్పించి అనంతరం కార్తికపురాణం అయ్యగారు రామశర్మ, రాజేశ్ చెప్పడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## మునుగోడు గెలుపుతో విజయోత్సవ సంబరాలు

*రఘునాథపల్లి, నవంబరు6, (ప్రభాతవార్త):*



ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు రఘునాథపల్లి మండల తెరాస నాయకులు మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తెరాస మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్‌యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలతోనే మునుగోడులో విజయానికి దోహదపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి మునిపట్ల విజయ్, నియోజకవర్గ సమన్వయకర్త మడ్లపల్లి సునీత, నాయకులు నామాల బుచ్చయ్య, బిర్రు మధు, తిప్పారపురమ్య, మమత, వెంకటేశ్‌యాదవ్, రాధాకృష్ణ, దుబ్బాక హరీష్‌గౌడ్, నాగరాజు, రమాదేవి, అశోక్, శ్రీకాంత్, రంజాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*పాలకుర్తి, నవంబరు6, (ప్రభాతవార్త):*

పాలకుర్తి మండల సర్వసభ్య సమావేశం సోమవారం జరగనున్నట్లు ఎంపీడీవో వి.అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు.

# టేకుమట్లలో టిఆర్ఎస్ సంబరాలు

**-బాణసంచా కాల్చిన టిఆర్ఎస్ శ్రేణులు**

*టేకుమట్ల, నవంబర్ 06, ప్రభాతవార్త*

మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుతో అంబరానంటే సంబరాలతో, ఆనందోత్సవాలతో బాణసంచా కాల్చి ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో టేకుమట్ల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నిక భారతీయ జనతా పార్టీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు మధ్య జరిగిన పోరుల అనిపించింది, టిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించడం కోసం భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన ఎత్తుగడలను టిఆర్ఎస్ పార్టీ దీటుగా ఎదుర్కొని టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే సాధారణ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ అభ్యర్థులకు అత్యధిక గెలిపించడం కోసం ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని, దానికి దర్శనమే ఈ మునుగోడు ఉప ఎన్నిక గెలుపు అని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎస్సీ



ఎస్టీ బీసీ మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నారని, రైతులకు రైతు భీమా, రైతు బంధు, దళితులకు దళిత భీమా, పెళ్లీడుకొచ్చిన ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అనే బృహత్తరమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం భారతదేశంలో ఎద్దైన ఉందంటే తెలంగాణ రాష్ట్ర మేనని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్‌గౌడ్ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, వైస్ ఎంపిపి పోతనవేణి ఐలయ్య, టేకుమట్ల సర్పంచ్ పొలాల సర్వోత్తమ్‌రెడ్డి, టేకుమట్ల ఎంపిటిసి ఆది సునిత రఘు, ఉప సర్పంచ్ నిమ్మల స్వామి సర్పంచులు మహేష్ యాదవ్, పండుగ శ్రీనివాస్ యాదవ్, నేరెళ్ల శ్రీనివాస్, కొలిపాక రాజయ్య, ఉమేందర్‌రావు, అడగాని లతా రామారావు, చింతలపల్లి విజయ స్వామి రావు, నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసిలు పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, పింగిలి వెంకటేశ్వర్‌రెడ్డి, గంధం వజ్ర సారయ్య టిఆర్ఎస్ మండల నాయకులు తోట గట్టయ్య బందెల శ్రీనివాస్, బందెల నరేష్, కొంద్ర ఓదెలు మారం లింగారెడ్డి, తుమ్మేటి సురేందర్‌రెడ్డి, నానవేన కుమార్, ఎండి అక్రమ్ శాస్త్రాల రాజు, రేణికుంట్ల రాజకుమార్, మారపల్లి కొమురయ్య మచ్చ రాజయ్య, బొడ్డు సదానందం తదితరులు పాల్గొన్నారు.




## ఉరి వేసుకొని మహిళ మృతి

*టేకుమట్ల, నవంబర్ 06, ప్రభాతవార్త*



మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామానికి చెందిన మంచాల రాజేశ్వరి (45) శనివారం రాత్రి తన ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది. స్థానిక ఎస్సై చల్లా రాజు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు మంచాల రాజేశ్వరి మంచాల రవి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారని కుమారులు ఇద్దరు కుమారులు ఉన్నారని కుమారులు ఇద్దరు చదువుకొని మంచి ఉద్యోగం చేయాలని ఆశపడేది అన్నారు. కాగా కుమారులు చదువు మానేసి ఇంట్లోనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జులాయిలుగా తిరుగుతున్నారని, చెప్పిన మాటలు వినడం లేదని, తరచు బాధపడుతూ మాటలు వినడం లేదని, తరచు బాధపడుతూ మన స్థాపంతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు వారు తెలిపారు. కాగా భర్త మంచాల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్లా రాజు తెలిపారు.

# ట్రస్టు ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ విద్యార్థికి చేయూత

*మహాదేవపూర్, నవంబర్ 06,ప్రభాతవార్త,*

మహాదేవపూర్ మండలం అన్నారు. గ్రామానికి చెందిన మంచి నీళ్ల లక్ష్మయ్య కుమార్తె భాగ్యలక్ష్మి చిన్నతనం నుండి కష్టపడి వంగర గురుకుల పాఠశాల కళాశాలలో చదివి మొన్న జరిగిన నీట్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి మహబూబాద్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగింది, అయితే పేద దళిత బిడ్డ అయిన భాగ్యలక్ష్మి ఖరీదైన ఈ చదువును చదవలేక వారికి కొంత ఆర్థిక సాయం అందించవలసిందిగా మహనీయుల చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగా ట్రస్ట్ తరుపున వారికి 7000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అంతేకాక కాటారం గ్రామంలో ఇటీవల తల సేమియా వ్యాధితో బాదపుడుతూ మరణించిన గంట మోహన్ కుమార్తెకు ట్రస్టు తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి కుటుంబాన్ని పరిమర్శించి ట్రస్టు సభ్యులు వారికి ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్



దుప్పటి ప్రవీణ్ మట్లాడుతూ అంబేద్కర్ గారి ఐడియాలజీతో పే బ్యాక్ టు ద సొసైటిలో భాగంగా మహనీయుల ట్రస్టు గత నాలుగు సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాబోయే రోజుల్లో విద్య వైద్యము నిమిత్తము పేద బిడ్డల పక్షాన తమ ట్రస్ట్ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన కాటారం ఎంపిడివో పెద్ది ఆంజనేయులు ట్రస్ట్ ఫౌండర్ రామిళ్ళ రవి పడకంటి ప్రకాశ్ కడారి విక్రమ్ బీరెల్లి కరుణాకర్ ఖమ్మం పెళ్లి రమేష్ బొల్లి సుదర్శన్ మంతెన సురేష్, అర్ని ఉదయ్ అక్కపాక సురేష్ పుచ్చ రాజకుమార్ తెలుగు సినిమా దర్శకులు కేవి రాజమహే సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ బిరుదు రాజేష్, సింగరేణి ఎంప్లాయ్ కోడెపాక శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్దతూండ్లలో ఉచిత వైద్య శిబిరం

**వైద్య శిబిరానికి విశేష స్పందన ప్రారంభించిన ఎంపిపి**

*మల్హర్‌రావు, ప్రభాతవార్త*



తెలంగాణ టిర్ఎంపి, పిఎంపి మల్హర్‌రావు మండల అసోసియేషన్ కమిటీ కరీంనగర్ అర్కిడ్ ప్రైయివేటు ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది, ఈ వైద్య శిబిరాన్ని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, సర్పంచ్ విజయ నాగేశ్వర్‌రావు ప్రారంభించారు. వైద్యులు విక్రాంత్ సింగ్ శ్రీలత శశికాంత్ తిరుపతి తదితర వైద్యసింగ్ బృందం మొత్తం 200 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులకు అత్యవసర సమయంలో చేయవలసిన ప్రధాన చికిత్స పై అవగాహన కల్పించారు. అనంతరం హరితహారం కార్యక్రమం నిర్వహించి పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కుక్కడపు అశోక్ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, వొన్న తిరుపతి రావు, ముడితనపెల్లి ప్రభాకర్, దేవి భూమయ్య జంబోజు రవిందర్, సత్యనారాయణ, శ్రీధర్ మల్లిఖార్జున్ ఆజిం కేషవ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఓటర్లు

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*

ఇటీవల వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణలతోరాజకీయ నాయకుల పదవి వ్యామోహం ధనదాహం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్ప కూలిపోయే ప్రమాదం ఏర్పడింది. దీనికి తోడు ఓటరు తన పవిత్రమైన ఓటును నోటుకు తాకట్టు పెట్టి ఏరులై పారుతున్న మద్యం మత్తులో ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే దిశగా ప్రజలు అడుగులు వేస్తు తమ భవిష్యత్తును అందకారంగా మార్చుకుంటున్నారు. అధికార పార్టీ ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఉప ఎన్నికకే వేల కోట్లు ఖర్చు పెడుతూ, ప్రజలను మద్యానికి బానిసలను చేస్తూ, ముఖ్యంగా సంక్షేమ పథకాల పేరిట ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారని అనేక ఆరోపణలు వినిపించాయి. ఇతర పార్టీలు కూడా అంతకుమించి ఇంకా ఏదో చేస్తామని హామీలు ఇవ్వడం దీనికి తోడు కొంతమంది ఓటర్లు ఓటు అనే ఆయుధాన్ని నాయకుల ప్రలోభాలకు ఓటరు తమ తమ స్వార్థపూరితమైన ఆలోచనలకు తాకట్టు పెట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ భావితరాల భవిష్యత్తును అంధకారంలో నెడుతున్నారు. అసలు రాజకీయం అంటేనే ప్రజలకు సేవ చేయడం అని మరిచి ప్రస్తుతం రాజకీయ నాయకులు సేవను కూడా డబ్బుతో ముడిపెట్టి ప్రజాస్వామ్యాన్ని అంగట్లో పెడుతుంటూ ఓటర్ మహాశయులు తమ పిల్లల భవిష్యత్తును కూడా ఆలోచించకుండా తాత్కాలిక ప్రలోభాలకు ఆశపడి ప్రజలు ఓటు అనే పవిత్రమైన ఆయుధాన్ని అమ్ముకునే దుస్థితి దిగజారుతున్న పరిస్థితులను ఇప్పుడు మనం చూస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరిత వారి ప్రభుత్వం నిలబడడానికి మొదట తాత్కాలికంగా ఓటరును ప్రలోభపెడతాడు, ఆ ప్రలోభాల వల్ల తమకే కాకుండా భావితరం భవిష్యత్తును కూడా ఆలోచించకుండా తాత్కాలిక ప్రలోభాలకు ఆశపడి ప్రజలు ఓటు అనే పవిత్రమైన ఆయుధాన్ని అమ్ముకునే దుస్థితికి దిగజారుతున్న పరిస్థితులను ఇప్పుడు మనం చూస్తున్నాం. ఇలాగైతే భవిష్యత్తులో రాజకీయ చదరంగంలో రాజకీయ నాయకులచేత ప్రజలు కీలుబొమ్మలు కాక తప్పదని, అంతేకాకుండా నిజమైన ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళ్లడం ఖాయమని భవిష్యత్తులో మరళ రాచరిక వ్యవస్థ పునరావృతం కాక తప్పదని మేధావులు, సీనియర్ సిటిజెన్లు సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు.

## నీలంపల్లి గెర్రెగూడెంలో కార్డెన్ సెర్చ్

*పలిమెల, నవంబర్ 06, ప్రభాతవార్త*



మండలం లోని నీలంపల్లి గ్రామ పరిధిలోని గెర్రెగూడెంలో ఆదివారం పలిమెల ఎస్సై అరుణ్ ఆధ్వర్యం కార్డెన్ సెర్చ్ నివహించారు. ఈ సందర్భ ంగా గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. గ్రామంలోని వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాసు_్తలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలోని గ్రామంలోని గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కాదని వారికి సహకరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. మండలంలోని పెద్దపులి సంచరిస్తుడడంతో పశువుల కాపరులు, ప్రజలు అడవుల్లో వెళ్లకూడాని హెచ్చరించారు. సివిల్ సిఆర్ ్పఎఫ్ సిబ్బంది ఉన్నారు.

# సీనియర్ సిటిజన్లు సమాజంలో గౌరవప్రదంగా జీవించాలి

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 6 - ప్రభాతవార్త:**
సీనియర్ సిటిజన్లు సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలని కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆదివారం విద్యానగర్ కాలనీలో న్యాయ చైతన్య సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కుటుంబం కోసం ఎన్నో కష్టాలు పడి సమాజం కోసం సర్వశక్తులొడ్డి దశాబ్దాల పరుగులో కొందరు అలసిపోయి మలి సంధ్యలో వారు కోరుకునేది కాసింత ప్రేమ, ఆత్మీయత అంతకుమించి చరమాంకంలో వారు కోరుకునేది ఏమీ ఉండదని అన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు ఏమైనా సమస్యలు ఉంటే ఆర్డీవో కోర్టులో ధరఖాస్తులను ఇవ్వడం ద్వారా కేసును త్వరగా



పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మెయింటినెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్ 2007 ప్రకారం తల్లిదండ్రులు గౌరవంగా బతకడానికి అవసరమైన ఆహారం, దుస్తులు, వసతి, భద్రత, ఆరోగ్య సంరక్షణ, చికిత్స లాంటి మెయింటినెన్స్‌ను కుమారులు అందించాలని అన్నారు. న్యాయమూర్తి కవిత దేవి, జూనియర్ సివిల్ జడ్జి కే.దీప, పీపీ పోసాని రాధాకృష్ణ మూర్తి, ఏజీపీ బాబురావు, న్యాయవాదులు లక్కి నేని సత్య నారాయణ, భాగం మాధవరావు, సాధిక్‌పాషా, శాంత, నాగిరెడ్డి, పార్వతి, ప్రతిభ, ఎంపీపీ బాదావత్ శాంతి, నాగేశ్వరరావు, మురళి, కేశవరావు, పాండురంగారావులు పాల్గొన్నారు.

# జాతీయ పార్టీ దేశ వ్యాప్త జైత్రయాత్రకు నాంది

**-మునుగోడు గెలుపే కేంద్ర రాజకీయాల్లో మార్పు**
**-ఎన్ని కుట్రలు పన్నినా ధర్మమే గెలిచింది**
**-విలక్షణమైన తీర్పును స్వాగతిస్తున్నాం**
**-నియోజకవర్గంలో మంత్రి ర్యాలీ, సంబరాలు**

**రఘునాథపాలెం,నవంబర్ 6 ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇటీవల స్థాపించిన భారతీయ రాష్ట్ర సమితి జాతీయ పార్టీ దేశ వ్యాప్త జైత్రయాత్రకు నాంది కానున్నదని, మునుగోడు గెలుపే కేంద్ర రాజకీయాల్లో మార్పు తధ్యమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మునుగోడు నియోజకవర్గ తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ఖమ్మం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ర్యాలీలు, సంబరాలు జరుపుకున్నారు. మంత్రి సమక్షంలో నాయకులు,





కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు గులాబీ కండువాలతో ద్విచక్ర వాహనాలపై గులాబీ రంగును చల్లుకుంటూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని, మునుగోడు ఫలితం మరోమారు నిరూపితం అయిందన్నారు. ఈ ఫలితం కేసీఆర్ నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, ఎన్ని కుట్రలు పన్నినా చివరకు ధర్మమే గెలిచిందన్నారు. రాబోవు రోజుల్లో దేశ రాజకీయాల్లో ముందుకు నడిచేందుకు మునుగోడు విజయం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పును స్వాగతిస్తున్నామని, ఖచ్చితంగా ప్రధానపాత్ర పోషించి ఈ దేశానికి తెలంగాణ దిక్సూచిగా నిలుస్తుందన్నారు. మంత్రి ఈ మేరకు విజేత ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సవాల నడుమ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. తొలుత రఘునాథపాలెం మండలం నుంచి మోటార్ సైకిళ్లతో భారీగా ప్రదర్శన నిర్వహించిన పార్టీ శ్రేణులు నగరంలో ప్రవేశించి మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ప్రతి ఒక్కరూ రంగులు చల్లుకొని సంబరాల్లో పాల్గొని కేరింతలు కొడుతూ ప్రధాన కూడళ్ళలో ప్రభాకర్‌రెడ్డి, కేసీఆర్, పువ్వాడ ఫోటోలతో ర్యాలీలో పాల్గొన్నారు.

# 50 మంది పిల్లలకు ఒక్కడే టీచర్

**- మారుమూల గ్రామంలో పాఠశాలకే అధికారుల శీతకన్ను**
**- స్పందించని విద్యాశాఖాధికారులు**

**పాల్వంచ రూరల్, నవంబర్ 6 - ప్రభాతవార్త:**
అది ఒక ఏజెన్సీ మారుమూల గ్రామంలో ఉన్న పాఠశాల... ఒక్కడే ఉపాధ్యాయుడు... ఆయనపై 50 మంది పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంది... మన ఇంట్లో మన ఇద్దరు పిల్లలను చూసుకోవడానికి సమయం సరిపోదు... ఈ పాఠశాలలో 50 మంది పిల్లల భవిష్యత్తు ఎటువైపు... ఆ పిల్లలందరినీ ఒకే ఒక టీచర్ ఎలా పాఠాలు బోధిస్తారని పలువురు చెప్తున్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదానికి ఈ పాఠశాలకి ఒక్కడే ఉపాధ్యాయుడా... అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఒకే పాఠశాల ఒకే ఉపాధ్యాయుడు అనే నినాదం ఏమన్నా ఉందేమో... అందుకే అధికారులు స్పందించడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... పాల్వంచ మండలం చంద్రాలగూడెం పంచాయతీలో ఎంపీపీఎస్ పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో






ప్రస్తుతం 50 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి ఒక్కడే ఉపాధ్యాయుడు. ఇంకొక్క ఉపాధ్యాయుడు అవసరం ఉందని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు అంటున్నారు. మా పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందని, ఇప్పుడున్న ఒకే ఉపాధ్యాయుడు ఇంత మంది పిల్లలకు పాఠాలు బోధించడం కష్టంగా ఉందని, వారం కిందట గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే ఎటువంటి స్పందన లేదు. ఇప్పుడైనా అధికారులు స్పందించి ఈ పాఠశాలకు తక్షణమే మరొక ఉపాధ్యాయుడిని నియమించాలని కొర్స రాంబాబు, కల్తీ రామచంద్రు, కొర్సా బాబు, కుంజా సంజీవరావు, రఘుబాబు, కల్తీ గణేష్, మోహన్, కిరణ్‌లు కోరుతున్నారు.

## నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త:**
ఈ నెల 7వ తేదీన సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు సకాలంలో హాజరుకావాలని, ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు.

## స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం, నవంబర్ 6 - ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్, వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల ప్రధాన పర్యవేక్షణాధికారి ఆదేశాల మేరకు కొత్తగూడెం, భద్రాచలం ప్రాంతీయ ఆస్పత్రులు, మణుగూరు, ఇల్లెందు, అశ్వారావుపేటలోని కమ్యూనిటీహెల్త్ సెంటర్లలో, బూర్గంపాడులో 9 స్టాఫ్‌నర్సుల పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్దతిలో నియమించేందుకు నిర్ణయించినట్లు డీసీహెచ్‌ఎస్ రవిబాబు తెలిపారు. ఈ నెల 9వ తేదీనుంచి 14వ తేదీ వరకు తమ కార్యాలయంలో ధరఖాస్తులను అందించాలని కోరారు.

## రాహుల్ యాత్రలో పేట నాయకులు

**అశ్వారావుపేట రూరల్-ప్రభాతవార్త**
కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్‌గాంధీ పాదయాత్రలో అశ్వా రావుపేట నియోజకవర్గ నాయకులు దంజు.నాయక్, మాజీ ఎంఎల్ఏ తాటి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గత నెల చివరిలో రాహుల్ తెలంగాణా రాష్ట్రంలోకి



ప్రవేశించిన నాటి నుంచీ వీరు తమ శ్రేణులతో మద్దతు పలికారు. దీనిపై దంజు నాయక్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ, ఈసారి ఎలాగైనా అశ్వారావుపేటలో తిరిగి కాంగ్రెస్ విజయపతాకాన్ని ఎగురవేస్తుందన్నారు. 2009లో తొలిసారిగా నియోజకవర్గం ఏర్పడిన తరువాత మళ్ళీ ఇంతవరకూ కాంగ్రెస్‌కి అవకాశం రాలేదని, నిజానికి ఈ సిగ్మెంట్‌లో సాంప్రదాయ కాంగ్రెస్ ఓటుబ్యాంకుకు తిరుగులేదన్నారు. కార్యకర్తలంతా అదే స్ఫూర్తితో పనిచేసి విజయాన్ని అందుకోవాలని పిలుపునిచ్చారు.

## దేవస్థానం భూములను ఆదివాసీలకే కేటాయించాలి-ఏఎస్‌పీ

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**
ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు దాట్ల నాగేశ్వరరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ నేతృత్వంలో భద్రాచలం



శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం భూములు అన్యాక్రాంతాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ యస్‌టీ.ఆన్స్ స్కూల్ వద్ద నుండి భద్రాచలం దేవస్థానం ఈఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన ద్వారా దేవస్థానం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ మాట్లాడుతూ.. గత కొన్ని దశబ్దాలుగా ఆదివాసీ ఏజన్సీ చట్టాలకి విరుద్దంగా వలస గిరిజనేతరులు దేవస్థానం అవినీతి అధికారుల అండదండలతో పరిహారం కానీ, కౌలుకానీ చెల్లించకుండా ఆక్రమించుకుని అనుభవించడమే కాక, అధికార పార్టీ ప్రతినిధులు అక్రమ కట్టడాలకి పాల్పడుతూ వందల ఎకరాలు లక్షల కోట్ల క్రయ విక్రయ వ్యాపారం చేయడం, దేవస్థానం అభివృద్ధి పనులు కూడా జరగకుండా దౌర్జన్యంగా అడ్డుకోవడం జరుగుతుందని, ఈ అక్రమాలకు అడ్డుకట్టావేయాలని 2008 నుండి దేవస్థానం భూముల పరిరక్షణ పోరాటం సాగిస్తున్నామని వలస గిరిజనేతరులను దేవస్థానం భూముల నుండి ఖాళీ చేసి, పోలవరం నిర్వాసితులకు, పునరావాసనికి, సాగుకు, అలానే మిగిలిన భూములను, స్థానికులకు నివాసానికి, వ్యవసాయానికి కేటాయిస్తూ ఆదివాసీ హక్కులకు అనుకూలంగా, దేవస్థానానికి ఆదాయం సమాకూర్చే విధంగా నిర్ణయం చేపట్టేవరకు ఈ పోరాటం ఆగదని, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేయని పక్షంలో భూములను ఆదివాసీలమే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఎస్‌పీ అధ్యక్షులు ఉయిక శంకర్, మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకాల సుధీర్, ఏఎస్ఆర్ జిల్లా నాయకులు కుంజా అనిల్, బీజీపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు వీసాల సంజీవరావు, భద్రాద్రి నియోజకవర్గ ఇంచార్జి ఉమ్మల దుర్గారెడ్డి, సమన్వయకర్త మడివి నెహ్రూ, కూర నాగేశ్వరరావు, బంగారు వెంకటేశ్వర్లు, సోడే నాగమణి, సూట్రూ వెంకటలక్ష్మి, కుర్సం రాజక్క, ఉయిక సరోజినీ, అలానే వివిధ గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## సామాజిక శక్తులు ఏకం కావాలి

### - ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 06, ప్రభాతవార్త:*
దేశంలోనే వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులందరిని ఐక్యం చేయడం కోసమే దేశవ్యాప్తంగా ఉన్న అణగారిన వర్గాల చేతుల్లోకి రావడం కోసం ఎంసిపిఐ తన శక్తి మేరకు కృషి చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఈ నెల 12 నుండి



15 వరకు బీహార్ రాష్ట్రంలోనే ముజాఫర్పూర్ పట్టణంలో జరిగే ఎంసిపిఐయు పార్టీ 5వ మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర భంగా ఆయన మాట్టాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో ఉద్యమాలకు నాయకత్వం వహించే విధంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రరమంలో నాయకులు నూకల ఉపేందర్, శివనాధుల శ్రీనివాస్, జాటోత్ నాయక్, బందేల వీరస్వామి, వేల్పుల వెంకన్న, ధరావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబియస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

*నెల్లికుదురు, నవంబర్ 06, ప్రభాతవార్త:*
జాతీయ స్థాయిలో ఎంబిబియస్ సీటు సాధించిన మండలంలోని రతిరాం తండకు చెందిన విద్యార్థి సోమన్నను ఎంపీటీసి, బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి మదన్ ఆదివారం గ్రామంలోనే ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి జాతీయస్థాయిలో ఎంబిబియస్‌లో ర్యాంకు సాధించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థి సోమన్నను ఆదర్శంగా తీసుకొని గ్రామాలలో విద్యార్థులు ఉన్నతస్థాయికి రావాలని కోరారు.



## పాఖాలయేటి హైలెవల్ రహదారివంతెన నిర్మాణం చేపట్టాలి

*గార్ల, నవంబర్6 ప్రభాతవార్త:*
తక్షణమే పాఖాలయేటిపై హైలెవల్ రహదారి వంతెన నిర్మాణ పనులు ప్రారంభించాలని మండల అఖిలపక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపడుతామని ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెలవేర్చాలని డిమాండ్ చేస్తు ఆదివారం మండల అఖిలపక్షం ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. మండల అఖిలపక్షం నాయకులు మాట్లాడుతు మద్దివంచ, రాంపురం గ్రామపంచాయితీ పరిధికి చెందిన గ్రామాల ప్రజలు సరియైన రహదారి మార్గం లేక యేండ్ల తరబడి అవస్థలు పడుతున్నారన్నారు. వంతెన నిర్మాణానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెరాస ప్రజాప్రతినిధులు, మండల నాయకులు గొప్పలు చెప్పుకుంటు టపాసులు కాల్సి సంబురాలు చేశారని, ప్రజలను మభ్యపెట్టడానికి ఉత్తిత్తి సర్వేలు చేపట్టారని, నెలలు గడుస్తున్నా నిర్మాణం పనులు ప్రారంభమెన్నడని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో అవసరం లేనిచోట్ల వందలకోట్లు ఖర్చులు పెడుతున్నారని, వరదప్రవాహంలో ప్రతియేటా ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా ప్రభుత్వానికి చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బయ్యారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ మంత్రివర్యులు నిర్మాణంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుక తీరాలని డిమాండ్ చేశారు. యేండ్ల తరబడి సమీప ప్రాంతాల ప్రజలు అరిగోసలు పడుతున్నారని, వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రతియేటా నిరసనలు, దీక్షలు, జిల్లాకేంద్రానికి పాదయాత్రలు చేపట్టి ప్రజలగోసను ప్రభుత్వానికి కళ్ళకుకట్టినట్లు చూపించిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విచారం వ్యక్తం చేశారు. అభివృద్ధిలో రాష్ట్రం దేశంలో ఆదర్శంగా నిలుస్తుందని గొప్పలు చెప్పుకోవడం ప్రజలు అరిగోసలు పడుతున్నా పట్టించుకోకపోవడం ఇదేనా అభివృద్ధి ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకవచ్చి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించేలా కృషి చేయాలన్నారు. రెండు పంచాయితీల ప్రజలు భారిసంఖ్యలో కదిలివచ్చి ఎండను సైతం లెక్కచేయక నిరసన వ్యక్తం చేయడంతో సత్యనారాయణపురం వెళ్ళే రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో కొంతవరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. పోరాటాలు మరింత ఉధృతం చేయకమునిపే ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మాణం చేపట్టి ప్రజల గోసలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, సక్రు, జడ సత్యనారాయణ, ధనియాకుల రామారావు, ఎంపిటిసిలు మాళోత్ వెంకట్‌లాల్, గుండెబోయిన నాగమణి, రాంపురం, మద్దివంచ సర్పంచులు గుగులోత్ తారాబాయి, కుషినిబాబురావు, తాళ్ళపల్లికృష్ణ, గుగులోత్ శ్రీనివాస్, ఈశ్వరలింగం, ఉమామహేశ్వరావు, జంపాల వెంకన్న, గిన్నారపు మురళితారకరామారావు, రావూక విమల్‌కుమార్‌జైన్, జస్వంత్ ప్రసాద్, గుండావెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, కత్తిసత్యం, పడమర్తి రమేష్, ధశరథ్, బాణోత్‌రవి, వివిధ సంఘాల నాయకులు, గ్రామాల ప్రజలు, తదితరులున్నారు.



## అరుణోదయ రాష్ట్రన మహాసభలను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్ నవంబర్ 06, ప్రభాతవార్త:*
ఈ నెల 19, 20 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర 6వ మహాసభలను జయప్రదం



చేయాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య స్మారక భవనంలో గోడపత్రికలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరిలో ప్రతిఘటన సవ్వడుల స్వరాల నుండే అరుణోదయ సంస్థ ఆవిర్భవించిందని అన్నారు. అర్ధశతాబ్దాలుగా ఆడుతూ పాడుతూ సాంస్కృతిక పోరాటాలు రాటు తేలాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద పద్మ, రజిత, కవిత, దేవేందర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

*మహబూబాబాద్, నవంబర్ 06, ప్రభాతవార్త:*
కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సంఘ కార్యాలయలంలో కార్మికుల జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక ర్యాలీని జయప్రదం చేయాలని కార్మిక వర్గాలను కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారంలో మూడు గ్రూపులుగా విజయోత్సవ ర్యాలీ

*బయ్యారం నవంబర్6 ప్రభాతవార్త:*
మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్ధి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో బయ్యారం మండలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు గ్రూపులుగా విడిపోయి అదివారం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. టిఆర్ఎస్‌లో



ఉన్న గ్రూపుల లోల్లీ ఈ విజయోత్సవం సందర్బంగా మరోసారి బయటపడింది. ఈ మండలంలో మంత్రి జడ్పి చైర్మన్‌ది ఒక గ్రూపుగా, యంపి ది ఒక గ్రూపుగా ,ఎమ్మెల్యేది ఒక వర్గంగా విడిపోయి పార్టీ ఇచ్చిన



కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. విజయోత్సవర్యాలీ ఎమ్మెల్యేవర్గంకు నాయకత్వం వహిస్తున్న వైస్ యంపిపి టిఅర్ఎస్ మండల అద్యక్షుడు తాతాగణేష్ .సొసైటి వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ , గండు రాంమూర్తి అద్వర్యంలోకొత్తపేట .బయ్యారం మండల కేంద్రంలో టపాసులు పేల్చి విజయోత్సవ ర్యాలీని బారిస్థాయిలో నిర్వహించారు .అదేవిదంగా మంత్రి అనుచరులు బయ్యారం సొసైటి చైర్మన్ మూలమదూ కర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి నాయకత్వంలో మండలకేంద్రంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు .ఈ రెండు వర్గాలు కూడా మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోనే రెండు వందల గజాల దూరంలోనే వేరువేరుగా టపాసులు పేల్చి విజయోత్సం చేశారు. అట్లనే కొత్తపేటలో యంపి వర్గంగా చెప్పుకునే భూక్యాప్రవీణ్ నాయకత్వంలో విజయోత్సర్యాలీ అపై టపాసులు కాల్చారు. కొత్తపేటలో ఎమ్మెల్యేవర్గంకు చెందిన తాతాగణేష్ అద్వర్యంలో వేరుగానే విజయోత్సర్యాలీ చేపట్టారు. ఒకే పార్టీకి చెందిన నాయకులు ఒకే గ్రూపుగా విజయోత్సం జరపాల్సి ఉండగా మూడు వర్గాలు విడిపోయి ఎవ్వరివారుగానే విజయోత్సవాలు జరిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిన్నారెడ్డి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 06, ప్రభాతవార్త:*
గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ రెండురోజుల క్రితం మృతి చెందిన మండలంలోని అమనగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు బొల్ల సందీప్ తండ్రి బొల్ల రంగయ్య మృతి చెందగా ఆదివారం ఆయన నివాసంలో మాజీ జెడ్పీటీసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి జనార్ధన్, మాజీ సర్పంచ్ దున్ని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తేళ్ల హరికిషన్, ఇస్లావత్ వస్రాం నాయక్, ఉన్నారు.



## అంబరాన్నంటిన మునుగోడు విజయోత్సవ సంబురాలు

గార్ల, నవంబర్6 ప్రభాతవార్త:
మునుగోడు ఉపఎన్నికల్లో వామపక్షాలు బలపర్చిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుపొందడంతో మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో వామపక్షాల పార్టీల నాయకులతో కలిసి విజయోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. ఆదివారం సాయంత్రం స్థానిక నెహ్రూసెంటర్‌లో మండల టిఆర్ఎస్ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆద్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు మునుగోడు ఉప ఎన్నికలో వామపక్షాలు బలపరిచిన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 1000కుపైగా ఓట్ల మెజార్టీతో తన ప్రత్యర్థిపై విజయం సాధించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ది సంక్షేమ పథకాలతో అభివృద్దిలో రాష్ట్రం దేశంలోనే ముందుందనడానికి ఉప ఎన్నిక మచ్చుతునకగా చెప్పవచ్చాన్నారు. టిఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని భవిష్యత్‌లో రాష్ట్రంలో తిరిగి తెరాస పార్టీకే అధికారం కట్టబెట్టుతారని, తెరాస పార్టీతోనే రాష్ట్రం మరింత అభివృద్ది సాధించబడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ ప్రధానకార్యదర్శి, మండల రైతుబంధు సమితి అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బనిలాల్, సర్పంచ్‌ల సంఘం మండల అద్యక్షులు ధరావత్ సక్రు, సీనియర్ నాయకులు పల్లెబోయిన లింగయ్య, మండల నాయకులు మాళోత్ రమేష్, షఫియుద్దిన్, గాజుల గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, నర్సింహారావు, శ్రీనివాస్‌రెడ్డి, సిపిఎం, సిపిఐ నాయకులు కందునూరి శ్రీనివాస్, కట్టెబోయిన శ్రీనివాస్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

గార్ల, నవంబర్6 ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి బజారుకు చెందిన గౌడకులస్తుడు సింహాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గౌడసంఘం, కౌండిన్య మహాఋషి, పూర్వవిద్యార్థుల సంఘాలు నిరుపేద మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శి మృతిడిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా కౌండిన్య మహఋుషి సేవాసమితి 18వేలు, కల్లుగీత సంఘం 5వేలు, 10వ తరగతి 1993-94 బ్యాచ్ పూర్వవిద్యార్థులు 6,500 రూపాయలు ఆర్థిక సహాయం అందించి రెక్కాడితేనే డొక్కాడే నిరుపేద కుటుంబానికి బరోసగా నిలిచారు. మానవత్వాన్ని ప్రదర్శించి ఆర్థిక చేయుత అందించడం పట్ల పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో కత్తిరామకృష్ణ, గాజుల గణేష్, మోత్కూరి మనోహర్, తోడేటి శ్రీనివాస్‌గౌడ్, రెడ్డిమల్ల ఉమేష్, గట్టుశంకర్‌కత్తిశివ, బూర్ల రాము, కొత్తకొండ కుమార్, తాళ్ళూరి కొండల్‌రావు, తోడేటిరాము, తదితరులున్నారు.



## కార్మికుల హక్కుల పోరాట కేంద్రం సిఐటియు కార్యాలయం

### - సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్

తంగళపల్లి, ప్రభాతవార్త :
సిఐటియు తంగళపల్లి మండల కార్యాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున ర్యాలీ తీసి జెండాను ఆవిష్కరించి మండల కార్యాలయాన్ని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధన కోసం నిరంతరం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిసూ సమస్యలను పరిష్కరిస్తున్న సంఘం సిఐటియు అని అన్నారు. ఇప్పటికే మండలంలో పవర్లూమ్ కార్మికులు అనుబంధ రంగాల కార్మికులు టెక్స్‌టైల్ పార్కు కార్మికులు, బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు అనేక రంగాలలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికులకు సిఐటియు ప్రాతినిధ్యం వహిస్తూ వారి సమస్యలపై పోరాటాలు నిర్వహించడం



జరుగుతుందన్నారు. ప్రస్తుతం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తొలగించి 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మికుల హక్కులను హరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని రాబోయే రోజుల్లో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దు కొరకు జరిగే పోరాటంలో కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని మండలంలోని అన్ని రంగాల కార్మికులు పరిష్కారం కోసం ఈ కార్యాలయం ఉద్యమ కేంద్రంగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఏఐటీయూసీలో మండల నాయకులుగా పనిచేసిన కుడిక్యాల కనకయ్య, గోరంతల రాజమల్లు కార్మికులు కోడం వేణు, మామిడాల శేఖర్, దాసరి శ్రీధర్, నల్ల రాజేశం తదితరులు సిఐటియులో చేరారు. వీరికి కూరపాటి రమేష్ సిఐటియు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, ఉపాధ్యక్షులు మూషం రమేష్, మోర అజయ్, అన్నల్దాస్ గణేష్, గన్నేరం నర్సయ్య, గురజాల శ్రీధర్, సూరం పద్మ, మిట్టపెల్లి రాజమల్లు, ఏలిగేటి రాజశేఖర్, మండల నాయకులు గోవిందు లక్ష్మణ్, లింగంపెల్లి కృష్ణవేణి, రమేష్ చంద్ర, కృష్ణవేణి, గడ్డం ఎల్లయ్య, మూషం శంకర్, అన్నల్‌దాస్ గంగాధర్, సామల నర్సయ్య, అంబదాస్, హరిదాస్ విష్ణు పెద్ద ఎత్తున కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న వేములవాడలో మెగా జాబ్ మేళా

రుద్రంగి, ప్రభాతవార్త :
గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఆధ్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేములవాడలో ఈ నెల 12న నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆధ్య గోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిరుద్యోగ రహితంగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరు పనిచేయాలి

కన్నాయిగూడెం, నవంబర్ 7, ప్రభాతవార్త :
మండల పరిధిలోని కన్నాయిగూడెం సర్పంచ్ అల్లెం ప్రభాకర్ అధ్యక్షతన ఆదివాసీలు ఆదివారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తుడుందెబ్బ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు ఆదివాసీ పెద్దలు కొమురం భీం విగ్రహ ప్రతిష్టాపన గురించి ఆదివారం కూలంకశంగా చర్చించి కమిటీ వేయడం జరిగింది. విగ్రహ ప్రతిష్టాపనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు పులిసే బాలు, ప్రధానకార్యదర్శి పొడెం బాబు, పొడెం శోభన్, నాయకులు గుండ్ల పాపారావు, గావిడి నాగబాబు, ఆలం



# తొర్రూరు వార్త

## భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉంటాయి

### సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మాజీ మంత్రి పోరిక జగన్నాయక్

ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త :
భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉంటాయని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు మండలం మదనపల్లి గ్రామంలో మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కళ్యాణం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా హాజరైన తస్లీమా మాట్లాడుతూ దేవుని కృప ప్రతి ఒక్కరిపై ఉంటుందని, నిష్టతో దేవుని ప్రార్థించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోరిక రాంకుమార్, ఉత్తమ్ కుమార్, నారాయణ్ సింగ్, బాబురావు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రోగులకు పండ్లు పంపిణీ చేసిన డైనమిక్ యూత్

### ప్రతి ఒక్కరు మానవత్వంతో మెలగాలి యూత్ గౌరవ అధ్యక్షులు కట్కూరి జైపాల్

ములుగు, నవంబర్ 6, ప్రభాతవార్త :
ప్రతి ఒకర్రు మానవత్వంతో మెలగాలని డైనమిక్ యూత్ అసోసియేషన్ కమిటీ గౌరవ అధ్యక్షులు కట్కూరి జైపాల్ అన్నారు. ములుగు మండలం కాశిందేవిపేట గ్రామానికి చెందిన డైనమిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ములుగు ఏరియా ఆసుపత్రిలో ఆదివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని, మానవత్వపు విలువలు కాపాడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కనకం రంజిత్, కోశాధికారి జన్ను ప్రసాద్, కార్యదర్శులు జన్ను దినేష్, కవ్వంపల్లి విజయ్ కుమార్, మీడియా ఇంచార్జి కవ్వంపల్లి అనిల్ కుమార్, గౌరవ సలహాదారులు ఎనగందుల శ్రీకాంత్, జన్ను శివాజీ మరియు సభ్యులు



# గూడూరులో టిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

*గూడూరు, నవంబర్ 6, ప్రభాతవార్త*

మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుపై మండలంలోని టిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేసాయి. అన్ని గ్రామాల్లో కుంకుమలు చల్లుకొని, బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. తమ అభ్యర్థి గెలుపు ఖాయమనే విధంగా వస్తున్న మెజారిటీని చూసి 10వ రౌండ్ తర్వాత నుండే టిఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో సందడి ప్రారంభించారు. తుది రౌండ్ తర్వాత గెలుపు ప్రకటన వెలువడగానే రోడ్ల మీదికి చేరిన పార్టీ శ్రేణులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేసారు. కొన్ని చోట్ల డిజెలు ఏర్పాటు చేసి మహిళలతో సహా హంగామా చేసారు. కొన్ని గ్రామాల నుండి మండల కేంద్రానికి చేరుకొని బాణాసంచా పేల్చి నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు. తొలుత గూడూరు బస్టాండ్ సెంటర్‌లో పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో విజయోత్సవం జరుపుకున్నారు. టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఒకరికొకరు తినిపించుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు చెపు ్రకున్నారు. మండలపార్టీ అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డితో పాటు మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ సంబురాల్లో పాల్గొన్నారు.

**కేసముద్రంలో....**

మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలో సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథిగృహం ముందు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి ఓలం చంద్రమోహన్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తమ అభ్యర్థిని గెలిపించాయన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వీరునాయక్, ముత్యాల శివకుమార్, వాంకుడోతు రవి, జాటోతు హరీష్, రవీందర్‌రెడ్డి, మహేందర్, నాగిరెడ్డి, వీరేష్, బాలు, సాయికృష్ణ, గోపి పాల్గొన్నారు.








## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకుని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో క్యూలైన్ల ద్వారా దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కార్తీక వనసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే

*కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త*

శ్రీమహాలక్ష్మి గణపతి సేవ ట్రస్ట్ ఆధ్వర ఓయంలో మండలంలోని దన్నసరి గ్రామ శివారులోని ఉసిరితోటలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈవేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తన సతీమణి సీతామహాలక్ష్మితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ.94.5 వేల విలువ గల వ్రత పీటను వారు ట్రస్ట్ వారికి బహుకరించారు. కార్తీక వనభోజనాల వేడుకకు మండలంలోని ఆర ్యవైశ్యులు పెద్దెత్తున తరలి రాగా 108 మంది దంపతులతో శ్రీసత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్, కొంరెడ్డి రవీందర్‌రెడ్డి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, బోనగిరి గంగాధర్, ముక్క లక్ష్మణ్‌రావు, మండల ఆర్యవైశ్య నాయకులు ఎస్‌వి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు గెలుపుతో బీజేపీకి చరమగీతం :జడ్పీటీసీ రవి

**-బానసంచా పేల్చి టీఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు**

*భీమదేవరపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త*

మునుగోడు గెలుపుతో బీజేపి పతనం చరమగీతం మొదలైందని జడ్పీటీసి వంగ రవి ఎద్దేవా చేశారు. ఆదివారం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు టీఆర్ఎస్ గెలుపుతో టీఆర్ఎస్ కార్యకర్తలు బానసంచా పేల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే గెలిచి రాజీనామా చేసి 18వేల కోట్లకు అమ్ముడు పోయి బీజేపి పార్టీ తరుపున ఎన్నికల్లో నిలబడి టీఆర్ఎస్ పార్టీ చేతిలో చిత్తుగా ఓటమి పొందారని పార్టీ తరుపున ఎన్నికల్లో నిలబడి టీఆర్ఎస్ పారీన చేతిలో చిత్తుగా ఓటమి పొందారని టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కేసీఆర్ సంక్షేమ పథకాలతోనే గెలుపొందామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని మునుగోడు ప్రజలు మరోసారి గెలుపుతో గుర్తు చేశారని తెలంగాణలో మునుగోడు గెలుపుతోనే బీజేపీ పార్టీ పతనం ప్రారంభమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు అధ్యక్షులు షరీఫుద్దీన్ జిల్లా ఎంపీటీసీల సభ్యులు అధ్యక్షులు మండల సురేందర్ ముల్కనూర్ ఎంపీటీసీలు అప్పని పద్మ బిక్షపతి బొల్లంపల్లి రమేష్ మండల రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ లాజరస్ ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుల కొమురయ్య మాణిక్యాపూర్ గ్రామ సర్పంచ్ వేల్పుల రవి టీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి గుడికందుల రాజు ముల్కనూర్ టీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గుడికందుల పూర్ణచందర్ తదితరులు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఎంపి రవిచంద్ర ఆర్థికసాయం

*కేసముద్రం, నవంబర్ 6, ప్రభాతవార్త*

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించిన మండలంలోని వీరారెడ్డిపల్లె గ్రామానికి చెందిన పేద విద్యార్థి బాదావత్ గణేష్‌కు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆర్థికసాయమంది చేయూతనిచ్చారు. ఈమేరకు విద్యార్ి ్థ కాలేజి, హాస్టల్ ఫీజుల కొరకు రూ.1.48 లక్షలు అందజేసారు. మహబూబ్‌నగర్‌లోని గిరిజన గురుకులంలో ఇంటర్ పూర్తి చేసిన గణేష్ నీట్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి ఎంబిబిఎస్ సీట్ సాధించాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజు కట్టలేని పరిస్థితిలో గణేష్ తండ్రి భోజ్యా తన కుటుంబ సభ్యులతో కలిసి ఎంపి రవిచంద్రను ఆశ్రయించారు. సానుకూలంగా స్పందించిన రవిచంద్ర ఫీజులకు అవసరమైన ఆర్థికసాయమందించారు.



## ప్రజలను ఏకం చేసే సంకల్పంతోనే భారత్ జోడో యాత్ర

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల నుంచిఈ దేశ ప్రజలను కాపాడి ఏకం చేసే సంకల్పంతో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను తలపెట్టారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో రామగుండం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాదాపు 2వేల మంది తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో నాయకులు బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మారదవేన రవి కుమార్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయ, పెద్దెల్లి ప్రకాష్, నగునూరి రాజు, బిసి సెల్ నాయకులు గట్ల రమేష్, రవి యాదవ్, కుమారస్వామి, దూళికట్ట సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కౌటం సతీష్, నజీం, మైనారిటీ సెల్‌నాయకులు నజీమోద్దిన్, ఫజల్, స్వప్న, మౌనిక, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, దాసరి ఆనంద్, గుండేటి రాజేష్, ఆసిఫ్ పాషా తదితరులున్నారు.

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 6వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 19, 20న మహబూబాబాద్‌లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ఆరవ మహాసభ జరుగనుందని జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న, ప్రధాన కార్యదర్శి సిహెచ్.అబేద్నెగోలు తెలిపారు. కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో అరుణోదయ జిల్లా నాయకులు జనగామ బాను ్రేష్, టి.బాలక్రిష్ణ, జనగామ రాజ న్నతోపాటు తదితరులున్నారు.



## మునుగోడు విజయంపై మల్యాలలో టిఆర్ఎస్ నాయకుల సంబరాలు

*మల్యాల, ప్రభాత వార్త:*

మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలలో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడం పట్ల ఆదివారం మల్యాల మండలం టిఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగడి బజార్‌తో పాటు పలు గ్రామాలలోని టిఆర్ఎస్ నాయకులు బాణసంచా కాల్చి విజయోత్సవం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్‌తో పాటు నూకపల్లి సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రావు, రైతు బంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డితో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మండలం చేసింది ప్రభుత్వం

## అద్దె భవనాలకు అద్దె చెల్లించడంలో నిర్లక్ష్యం

## ఎంపీడీవో కార్యాలయముకు తాళం వేసిన ఇంటి యజమాని

## నిధులు మంజూరైతే చెల్లిస్తాం.. చేతులు ఎత్తేసిన అధికారులు

**దంతాలపల్లి, ప్రభాతవార్త:**

గత ఆరు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్బాటాల నడుమ నూతన జిల్లాలతో పాటు మండల కేంద్రాలను కూడా ఏర్పాటుచేస్తూ జీవోలు మంజూరు చేసింది. దీంతో ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశంసల జల్లులు కూడా కురిపించారు. ఇదంతా బాగానే ఉంది. నూతన మండల కేంద్రాలుగా ఏర్పడ్డ గ్రామాలలో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వారికి సంబంధించిన ఇళ్లను ప్రభుత్వ కార్యాలయాలకు ఒప్పందం ప్రకారం అద్దెకు ఇవ్వడం జరిగింది. దీంతో గత కొన్ని సంవత్సరాలుగా అంతంత మాత్రంగానే కార్యాలయాలకు అధికారులు అద్దె చెల్లించుకుంటూ వస్తున్నారు.

ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా అద్దె భవనాలకు ప్రభుత్వాధికారులు అద్దె చెల్లించకపోవడంతో ఇంటి యజమానులు ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసిన సంఘటనలు విదితమే. దీనిపై సంబంధిత శాఖాధికారులను అద్దె చెల్లింపుల జాప్యం ఎందుకు జరుగుతుందని అడిగితే ప్రభుత్వం నుండి అద్దె భవనాలకు నిధులు మంజూరు కావడం లేదని పొంతన లేని సమాధానం చెప్పడం జరుగుతుందని ఇంటియజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి అద్దె చెల్లించకపోవడం వలన ఇంటి యజమాని తాళాలు వేసిన సంఘటనలు ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో అనేక ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి ఇలానే ఉందని పలువురు అధికారులు అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి నూతన ప్రభుత్వ కార్యాలయాలను నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రామప్పలో కార్తీకమాస పూజలు

## రామలింగేశ్వరుడికి పూజలు చేసిన భక్తులు

## బిల్వపత్రం చెట్టు వద్ద వత్తులు కాల్చిన మహిళలు



**వెంకటాపూర్, , ప్రభాతవార్త :**

కార్తీకమాసం దానికి తోడు ఆదివారం కావడంతో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో ఆదివారం వందల సంఖ్యలో భక్తులు వచ్చి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకుటుంబంతో వచ్చిన దంపతులు రామప్ప గుడిలోని ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. మహిళలు రామప్ప ఆలయంలో సన్నిధిలో ఉన్న బిల్వ పత్రం చెట్టు వద్ద వత్తులు కాల్చారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి దేవాలయానిక భక్తులు వచ్చి రామప్ప దేవాలయం శిల్ప సంపద గురించి గైడ్‌లు విజయ్ కుమార్, వెంకటేశ్ ల ద్వారా అడిగి తెలుసుకొని చాయా చిత్రాలను తమ సెల్ ఫోన్‌లో బంధించుకున్నారు. భక్తుల రాకతో రామప్ప పరిసరాలు వాహనాలతో నిండిపోయాయి. పర్యాటకులు, భక్తులు రామప్ప దేవాలయం గార్డెన్‌లో సేదతారారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు హరీష్ శర్మ పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# నకిలి నక్సల్స్ అరెస్ట్, సొత్తు స్వాధీనం

**బయ్యారం,నవంబర్ 6, ప్రభాతవార్త :**

మావోయిస్టుల పేరుచెప్పి డబ్బులు వసూలు చేస్తున్న నఖిలి నక్సలైట్లను బయ్యారం పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గార్ల బయ్యారం సిఐ బాలాజీ, ఎస్సై రమాదేవి చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బయ్యారం మండలానికి చెందిన ఫెర్టిలైజర్ షాపు ఓనర్ షేక్ మీరా అనే వ్యక్తిని మావోయిస్టుల పేరుతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. మావోయిస్టుకు చెందిన జగన్ పేరుతో ఈ నకిలీ నక్సలైట్లు మీరాను రూ. 50 వేలు డిమాండ్ చేయగా భయపడి అంత ఇవ్వలేనని కొంత ఇస్తానని చెప్పి నామాలపాడు లోని వైకుంఠదామం వద్దకు గత ఆరు రోజుల క్రితం పోగా నకిలీలు కలవడం, తన వద్ద రూ. 20 వేలు మాత్రమే ఉన్నాయని చెప్పగా ఒప్పుకొని నకిలీలు మీరాని బెదిరించడంతో తన వద్ద ఉన్న రూ. 40 వేలు ఇచ్చాడు. వచ్చిన వారు కారుతోపాటు టు వీలర్ పై రావడం వల్ల టువీలర్‌కు సంబంధించిన 5806 నెంబర్‌ను గుర్తుపెట్టుకొని ఇదే విషయాన్ని పోలీసులకు పిర్యాదుచేశాడు. దీంతో పోలీసులు ఈ నకిలి మావోల పేరుతో చందాలు వసూలు చేస్తున్న ఈ నకిలీలకోసం గాలింపును తీవ్రతరం చేశారు. అందులో భాగంగానే ఈ నెల 5న నామాలపాడు సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ నెంబర్ ఉన్న వెహికిల్ తారసపడటంతో ఆ వాహనంపై ఉన్న ఇద్దరిని విచారించగా అసలు విషయం చెప్పారు. దీంతో వాహనంతోపాటు వారిరువురిని అదుపులోకి తీసుకొని విచారించగా, బయ్యారం, గుండాల, కొమరారం, ఇల్లందు, మహబూబాబాద్ మండలాల్లోని ఫెర్టిలైజర్ షాపులు, కిరాణం షాపు యజమానులను టార్గెట్ చేసి మావోయిస్టు పార్టీ జగన్ అన్న దళం పేరు చెప్పి దాదాపుగా రూ. 4 లక్షల వరకు వసూలు చేసినట్లు విచారణలో తేలిందని తెలిపారు. నగదు రూ. రెండు లక్షలు, మూడు తులాల బంగారం చైన్, ఒక బైక్, రెండు కార్లు, ఒక కత్తిని రికవరి చేసి ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన నకిలి నక్సలైట్లు బయ్యారం మండలం మొట్లగూడెంకు చెందిన షేక్ ఈసూబ్, బయ్యారం మండలంలోని చుంచుబందంతండాకు చెందిన దారావత్ శేఖర్, ఇదే మండలంలోని సంతులాల్‌పోడ్‌తండాకు చెందిన బానోత్ రవీందర్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ నిందితులను పట్టుకోవడానికి సహకరించిన పోలీస్‌స్టేషన్ సిబ్బందితోపాటు మహబూబాబాద్ జిల్లా సిఎటి పార్టీ బృందానికి, టెక్నికల్ టీంలను సిఐ బాలాజీ, ఎస్సై రమాదేవిలు అభినందించారు.



# ఓటు హక్కు వినియోగంపై ఛాయాచిత్ర ప్రదర్శన

## ప్రతి ఓటర్ ఆధార్‌ను అనుసందానం చేసుకోవాలి



**ఏటూర్‌నాగారం, నవంబర్ 6, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు ఓటుహక్కు వినియోగంపై ఛాయా చిత్రాన్ని ప్రదర్శించారు. ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్ర్కీన్ ద్వారా ప్రజలకు ఓటు హక్కుపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఓటు హక్కును వజ్రాయుదంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రలోబాలకు లొంగకుండా ప్రజలు ఓటు హక్కును సధ్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రతి ఓటరు ఓటర్ కార్డుకు ఆధార్ అనుసందానం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటర్ ఐడీలో ఇంటి పేరు, ఇంటి నెంబర్ ను సరిచూసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఛాయా చిత్ర ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

# రామప్ప హరిత రిసార్ట్స్‌లో సకల సౌకర్యాలు

## ఆన్‌లైన్ బుకింగ్ ద్వారానే రూములు

## హరిత రెస్టారెంట్ లో రుచికరమైన ఆహారం

## రామప్ప హరిత రిసార్ట్స్ మేనేజర్ రంజిత్ కుమార్



**వెంకటాపూర్, నవంబర్ 6, ప్రభాతవార్త :**

యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, సరస్సు సమీపంలో ఉన్న రామప్ప హరిత రిసార్ట్స్‌లో సకల సౌకర్యాలు ఉన్నాయని రిసార్ట్స్ యూనిట్ మేనేజర్ గంధం రంజిత్ కుమార్ తెలిపారు. రామప్ప హరిత రిసార్ట్స్‌లో తన టీంతో కలిసి శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరా ్యటకశాఖ ఆధ్వర్యంలో పర్యాటకులకు సౌకర్యాలు కల్పించే దిశగా హరిత రిసార్ట్స్‌ను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశారని, అందులో భాగంగానే పర్యాటకుల సౌకర్యార్థం రామప్పలో కూడా హరిత రిసార్ట్స్‌ను ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. రామప్పలో మూడు రకాల రూములు అందుబాటులో ఉన్నాయని మొదటి రకంలో ఏసి డీలక్స్ రూములు 8 ఉన్నాయని తెలిపారు. ఈ గదులకు శుక్రవారం నుండి ఆదివారం వరకు ఒక గదికి 23 గంటలకు గాను రూ. 2016 లు, సోమవారం నుండి గురువారం వరకు రూ. 1680 లు చెలి ్లంచి ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలని అన్నారు. ఏసీ ఓల్డ్ రూములకు గాను శుక్రవారం నుండి ఆదివారం వరకు రూ. 1680లు, సోమవారం నుండి గురువారం వరకు రూ. 1456లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నాన్ ఏసీ రూములకు శుక్రవారం నుండి ఆదివారం వరకు రూ. 1176లు, సోమవారం నుండి గురువారం వరకు రూ. 1008లు చెల్లించి రూములను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని ఆయన వివరించారు. రామప్ప హరిత రిసార్ట్స్ ఆధ్వర్యంలో రెస్టాంట్ నిర వ్వహిస్తున్నామని, ఇందులో టీ, టిఫిన్స్, భోజన సదుపాయం ఉందని మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు. రామప్ప సరస్సు ప్రకృతి అందాలను తిలకించి, ఆహ్లాదకరమైన వాతారణాన్ని పర్యాటకులు అనుభవించేందుకు బోటింగ్ సౌకర్యం కలదని, నలుగురు కెపాసిటీతో ఉన్న స్పీడ్ బోట్ కు రూ. 350 లు, డీలక్స్ బోట్‌లో ప్రయాణించే బోట్‌లో పెద్దలకు రూ. 50 లు, పిల్లలకు రూ. 30 లు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రిసార్ట్స్‌లో ఉండే పర్యాటకులకు పూర్తి రక్షణ ఉంటుందని, నిర్భయంగా పర్యాటకులు వచ్చి రిసార్ ట్స్‌లో కుటుంబ సమేతంగా ఉండవచ్చునని ఆయన వివరించారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసుకునే వారికి ఏమైనా సందేహాలు ఉంటే 9948100450 సెల్ నెంబరుకు సంప్రదించవచ్చునని మేనేజర్ తెలిపారు.

# వివాదస్పదంగా కొత్తకొండ ప్రభుత్వ భూమి

## క్రీడా ప్రాంగణం కేటాయించే స్థలంలో గుడిసెలు తొలగింపు

## అధికారులకు గుడిసెలు వేసిన వారితో వివాదాస్పదం

## పోలీసుల సహకారంతో గుడిసెలు తొలగింపు

**భీమదేవరపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్త**

కొత్తకొండ గ్రామ శివారులో ప్రభుత్వ భూమి వివాదాస్పదంగా మారింది. కొత్తకొండ గ్రామంలో సర్వేనెంబర్.2లో కొత్తకొండ గ్రామవాసులు గుడిసెలు వేయడంతో వివాదాస్పదంగా మారింది. గుడిసెలు తొలగించడంతో బాధితులు కాంగ్రెస్ తొలగిస్తున్న తెలుసుకున్న బాధితుల సంఘటన స్థలానికి చేరి రోడ్డుపై బైఠాయించి నిరసణ చేపట్టారు. అధికారులకు గుడిసె వాసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం సూట్ చేసుకుని శివారు ప్రాంతం ఒక్కసారిగా రణరంగంగా తలపించింది దీంతో పోలీసులు చొరవతీసుకొని నిరసణకారులను తొలగించారు. కొత్తకొండ శివారులోని సర్వే నెం. 2 ప్రభుత్వ భూమిపై ఎమ్మార్వో ఉమారాణి వివరణ కోరగా ఈ సర్వే నంబర్లు ప్రభుత్వ స్థలం రెండు ఎకరాల గుంట ఉందని అందులో నర్సరీ డంపింగ్ యార్డు ఉన్నాయని మిగిలిన భూమిని క్రీడాప్రాంతానికి కేటాయించాలని తెలిపారు. అధికారులు ప్రభుత్వ భూములు ఎవరి ప్రవేశించిన చట్టపరమైన చర్యలు తప్పుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం గమనార్హం.



**కేసీఆర్ కాలనీ పేరుతో గుడిసెలు...**

స్థానిక పేదలు కేసీఆర్ కాలనీ ఏర్పాటుచేసి గుడిసెలు వేసి కొంతకాలంగా ఆక్రమించారు. వివాదంలో ఉన్నందున ఈ భూమిని జేసీబీతో అధికారులు తొలగించారు.